RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

10 డిసెంబర్ 2024 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:163

# సచివాలయంలో మంత్రివర్గ సహచరులతో కలిసి

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి




ఏ ప్రాంతానికైనా ఒక గుర్తింపు, అస్తిత్వం తల్లి. సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతిరూపం తల్లి. ప్రజలు దశాబ్దాల పాటు పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లిని ప్రతిష్టించుకోవడం ప్రజలందరికీ గర్వకారణమైన సందర్భమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్నారు. తెలంగాణకు గుండెకాయలాంటి సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఒక అద్భుతమైన కార్యక్రమంగా, చరిత్ర పుటలలో శాశ్వతంగా నిలిచిపోయే ఘట్టమని అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, మంత్రివర్గ సహచరులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి పాలకులు తెలంగాణ తల్లి రూపం ఇలా ఉండాలని గానీ, ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా చేయాలని గానీ ఏ రోజూ ఆలోచన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాకారమైన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు జరుగు తాయని ఆశించాం. మన సంస్కృతి పునరుజ్జీ వింపబడుతుంది. మనతల్లిని గౌరవించుకుం టామని ఆశించాం. ఉద్యమం ఉవ్వెత్తున లేచినప్పుడు యువకులు తాము నడిపే వాహనంపై టీజీ అని రాసుకోవడమే కాకుండా గుండెలపై పచ్చబొట్లు పొడిపించుకున్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీజీ అని మార్చాం. తెలంగాణ ఉద్యమ కారులకు స్ఫూర్తినిచ్చి నిలబడ్డ అందేశ్రీ గారి గేయం రాష్ట్ర గీతంగా మార్చుకుం టామని ఉమ్మడి రాష్ట్రంలో, సమైక్య పాలనలో ఎన్నోసార్లు చెప్పుకున్నా, రాష్ట్రం ఏర్పడ్డాక అది జరగలేదు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ గేయాన్ని అధికారిక గేయంగా ప్రకటించుకున్నాం. కవి గూడ అంజయ్య గారు, ప్రజా కవి గద్దర్ గారు, బండి యాదగిరి గారు, గోరటి వెంకన్న గారు, సుద్దాల అశోక్ తేజ గారు, పైడి జయరాజ్ గారు, పాశం యాదగిరి గారు, ఎక్కా యాదగిరి గారి లాంటి ఎందరో తెలంగాణ ప్రముఖులను లేదా వారి కుటుంబాలను సన్మానించాలని నిర్ణయించాం. వారికి ఫ్యూచర్ సిటీలో 300 గజాల చొప్పున స్థలంతో పాటు కోటి రూపాయల నగదు, తామ్రపత్రం బహుమతిగా అందజేస్తాం. ప్రతి ఏటా తెలంగాణ తల్లిని ప్రతిష్టించుకున్న రోజును (డిసెంబర్ 9 న) ఒక పండుగలా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాన్ని అధికారికంగా రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తాం. భవిష్యత్తులో తెలంగాణ తల్లి నమూనాను మార్చాలన్నా, ఈ కార్యక్రమాన్ని ఎవరైనా అవమానించాలని ప్రయత్నం చేసినా చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, దామోదర్ రాజనర్సింహ గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, జూపల్లి కృష్ణారావు గారు, కొండా సురేఖ గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, పొన్నం ప్రభాకర్ గారితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, డీజీపీ జితేందర్ గారితో పాటు రాష్ట్రానికి చెందిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అదికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కాప్రవేణి నాగేష్ ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు









**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గంలో శ్రీమతి సోనియా గాంధీ గారి 78 వ జన్మదినం పురస్కారం పొందుకొని ఈ రోజు ఎంజే మార్కెట్ చౌరస్తా దగ్గర కాప్రవేణి నాగేష్ మరియూ ముంద్రాయి శ్రీనివాస్ ల అధ్వర్యంలో కేక్ కటింగ్ పండ్లు పంచె కార్యక్రమం టప్పాసులు పేలిచి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు బండ అశోక్ మాట్లాడుతూ దశబ్దాల కాలంగా తెలంగాణా కొరకు ఎన్నో పోరాటాలు జరిగాయి.కాని ఆ పోరాటాలను గమనించిన శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణాను ఇచ్చిన దేవత అనిఅన్నారు.మాజి కార్పొరేటర్ శ్రీమతి మమత సంతోష్ గుప్తా మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ లేకుంటే తెలంగాణా వచ్చేదే కాదని డిసెంబర్ 9ని సోనియాగాంధీ జన్మదినాన్ని మనం జరుపోకొవడం గర్వంగా ఉందని అని అన్నారు. ఈ కార్యక్రమం లో గోషామహల్ సీనియర్ నాయకులు భద్రినాథ్,బండ అశోక్, వి జి పురుషోత్తం, బద్దం సతీష్ గౌడ్, గన్‌ఫౌండ్రీ మాజి కార్పొరేటర్ శ్రీమతి మమత సంతోష్ గుప్తా, చంద్ర మోహన్ యాదవ్, ప్రజాబలం శ్రీనివాస్,ఎస్ ధనరాజ్, డి రాజ్ కుమార్, పల్లెటి నగేష్, శ్రీమతి రోజి మేరీ, రాబర్ట్, బి వెంకటేష్, చే చేతన్ కుమార్, కోణంపేట నర్సింగరావు, జె మల్లేష్ లు వినోద్ కుమార్, అప్పు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈసందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించిన కాప్రవేణి నాగేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు బండ అశోక్ ,మాజి కార్పొరేటర్ శ్రీమతి మమత సంతోష్ గుప్తా గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడానికి కృషి చేసిన అందరికి నా హృవయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్న అని అన్నారు.

ప్రజాబలం

10 డిసెంబర్ 2024 మంగళవారం

# ఓ నియంత ఆనాలోచిత చర్య!

'డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా ప్రబలుతున్న తప్పుడు సమాచారం వ్యక్తిగత స్వేచ్ఛకు, మానవ హక్కులకు, ప్రజాస్వామ్యానికి పెను విఘాతంగా మారుతోంది. వాటిని అరికట్టవలసిన బాధ్యత ప్రజాస్వామిక దేశాలపై ఉంది' ఈ మాటలన్నది మరెవరో కాదు, ఊహించని విధంగా దేశంలో ఎమర్జెన్సీ మార్షల్ లా విధించి ప్రజాస్వామిక హక్కులను హరించిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యెోల్. మొన్న మార్చిలో సియోల్‌లో ప్రజాస్వామిక సదస్సును నిర్వహించి, దేశదేశాల ప్రతినిధుల ఎదుట ప్రజాస్వామ్యం గొప్పదనం గురించి నొక్కి వక్కాణించిన ఈ మహానేత.. విపక్ష పార్టీలు పొరుగున ఉన్న ఉత్తర కొరియాతో చేతులు కలిపి, తన ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కుట్ర పన్నుతున్నాయనే అభియోగంతో ఉన్నట్టుండి దేశంలో అత్యయిక స్థితిని విధించి, కొరియన్లనే కాదు, ప్రపంచ దేశాలను సైతం నివ్వెరపోయేలా చేశారు. యూన్ తీసుకున్న ఈ ఏకపక్ష, ఆకస్మిక నిర్ణయం సొంత పార్టీ అయిన పీపుల్ పవర్ పార్టీ నేతలనే విస్మయానికి గురి చేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ దుందుడుకు, అనాలోచిత చర్య ద్వారా యూన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. మార్షల్ లా విధించిన మరుక్షణమే చట్టసభలకు చెందిన అధికార, విపక్ష సభ్యులు అప్రమత్తమయ్యారు. అప్పటికే వీధుల్లో తిరుగాడుతున్న యుద్ధ ట్యాంకుల్ని, తుపాకులు చేతబట్టి పహరా కాస్తున్న సైనికులను తప్పించుకుని, జాతీయ అసెంబ్లీ గోడలు దూకి లోపలకు ప్రవేశించి, యూన్ పై అభిశంసన తీర్మానాన్ని ఆమోదించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీసుకొచ్చిన ఈ తీర్మానం 190-0 తో నెగ్గిందంటే యూన్ మార్షల్ లా నిర్ణయాన్ని ఎంత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అత్యయిక పరిస్థితిని నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి, సైనికులను ఎదిరించి, నిరసన ప్రదర్శనలకు దిగారు. దీంతో ఎమర్జెన్సీ విధించిన ఆరు గంటల లోగానే తన నిర్ణయాన్ని యూన్ వెనక్కు తీసుకోవలసి వచ్చింది. అంతేకాదు, మరొకసారి ఇలాంటి తప్పు చేయనంటూ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది. రెండేళ్ల క్రితం అరకొర మెజారిటీతో గెలిచి అధ్యక్ష పదవిని చేపట్టిన యూన్.. పాలనపై పట్టు సాధించలేక అవస్థ పడుతున్నారు. జాతీయ అసెంబ్లీలో మెజారిటీ స్థానాలను విపక్ష డెమొక్రాటిక్ పార్టీ గెలుచుకుని, యూన్‌కు పక్కలో బల్లెంలా మారింది. దీనికితోడు ఇటీవల జరిగిన పలు సంఘటనలు అధ్యక్షుడి పాలనా సామర్థ్యాన్ని ప్రజలలో పలుచన చేశాయి. యూన్ పదవి చేపట్టిన కొన్ని నెలలకే రాజధాని సియోల్‌లో జరిగిన హాలోవీన్ ఉత్సవంలో తొక్కిసలాట జరిగి, దాదాపు 160 మంది మరణించారు. సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందంటూ యూన్‌ను విపక్షాలు తూర్పారబట్టాయి. ఈ ఏడాది ఆరంభంలో పని గంటల భారం ఎక్కువైందంటూ డాక్టర్లు సమ్మెకు దిగడం, తాజాగా యూన్ భార్య ఖరీదైన ఒక హ్యాండ్ బ్యాగ్‌ను బహుమతిగా స్వీకరించడం వంటివి ఆయన ప్రతిష్ఠను మసకబార్చాయి. దేశంలో రానురాను ఆకాశాన్నంటుతున్న నిరుద్యోగితకు ముకుతాడు వేయడంలోనూ యూన్ విఫలమవడం ప్రతిపక్షాల చేతికి ఆయుధంగా మారింది. చట్టసభల్లో అధికార పక్షం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలలో తన ప్రతిష్ఠ మసకబారేలా చేస్తున్న విపక్ష నేతలను జైలుపాలు చేసే దురుద్దేశంతో విధించిన అత్యయిక పరిస్థితి యూన్ మెడకు పాములా చుట్టుకుంది. నియంతల అరాచక పాలనలో పడరానిపాట్లు పడిన దక్షిణ కొరియా ప్రజలకు ఎమర్జెన్సీ పేరు చెబితే వెన్నులో వణుకు పుట్టుకొస్తుంది. యూన్ పాలన ప్రజాకంటకంగా ఉన్నప్పటికీ సహించిన సామాన్య జనం ఊహించని విధంగా ఎమర్జెన్సీ విధించడంతో పాత రోజులను జ్ఞప్తికి తెచ్చుకుని అప్రమత్తమయ్యారు. జనాభీష్టానికి ప్రజాప్రతినిధుల మద్దతుతోడు కావడంతో యూన్ తోక ముడవక తప్పలేదు. అయితే విపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం వీగిపోవడం తాజా పరిణామం. తీర్మానం గెలవాలంటే మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం ఉండగా, ఐదు ఓట్ల తేడాతో ఈ తీర్మానం వీగిపోయినట్లు జాతీయ అసెంబ్లీ స్పీకర్ ప్రకటించారు. ఇప్పటికిప్పుడు అవిశ్వాస తీర్మానం గెలిస్తే, ఎన్నికలు తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అదే జరిగితే, అధికార పీపుల్ పవర్ పార్టీకి ఎన్నికల్లో పరాభవం తప్పదని పసిగట్టిన అధికారపక్ష సభ్యులు తీర్మానంపై ఓటింగ్‌ను బహిష్కరించారు. ఈ నేపథ్యంలో మరొకమారు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడతామని విపక్ష సభ్యులు చెప్పడాన్ని బట్టి, యూన్‌కు ముప్పు తప్పిందని అనుకోవడానికి వీలు లేదు. ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని మన్నించి యూన్ పదవి నుంచి తప్పుకుంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినవారవుతారు.

# ఘనంగా సోనియా గాంధీ 78 వ జన్మదిన వేడుకలు



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ డిసెంబర్ 9** :కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ పగ్గాలు చేపట్టడం జరిగిందన్నారు. 2004లో సోనియాగాంధీ కృషివలనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. తెలంగాణలో 1400 మంది విద్యార్థుల ఆత్మబలిదానం చూసి చలించిన తెలంగాణ ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, కనకం రాజు, మంకు రమేష్, ఎండి పాషా, ఎండి సుకూర్, సట్ల సంతోష్, ఏటూరి సత్యనారాయణ, జమాల్పూర్ నర్సోజి, మహంత్ అర్జున్, వడ్లూరు సునీల్ కుమార్, శనిగారపు సాగర్, ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు గౌడ్, దుర్గం ప్రభాకర్, నామిని ముత్తయ్య, అందుగుల లక్ష్మణ్, రావుల శ్రీనివాస్, పారుపల్లి శివరామకృష్ణ, రాచర్ల గణేష్, తిరుపతి యాదవ్, సామ్యూల్ వీరు మాయ తిరుపతి షరీఫ్ శ్రీనివాస్ దేవరాజు రాజేశం లింగయ్య రాజయ్య బండి శంకర్ కోర గట్టయ్య రేగుల శ్రీనివాస్ రమేష్ రాజేష్ కృష్ణ మహేష్ శ్రీనివాస్ విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అజర ఆసుపత్రి 5 వ వార్షకోత్సవ ప్రత్యేక ఆఫర్లు

**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా డిసెంబర్ 9:**అజర ఆసుపత్రి వారి 5వ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 9 నుండి 14 వరకు ప్రత్యేక ఆఫర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ వార్షికోత్సవం సందర్భంగా,సమగ్ర కన్సల్టేషన్ ప్యాకేజీని అందిస్తున్నాము అనీ అన్నారు.దీనిలో ప్రత్యేక డిపార్ట్మెంట్ల వారీగా ఉచిత ల్యాబ్ పరీక్షలు,ప్రముఖ వైద్య నిపుణుల కన్సల్టేషన్ కేవలం ?500కే ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ ఆఫర్ డిసెంబర్ 14 వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు.అలాగే ప్రివెంటివ్ హెల్త్ చెకప్ - కేవలం 6999 /- మాత్రమే (మహిళలు మరియు పురుషుల కోసం డాక్టర్ కన్సల్టేషన్ తో పాటు 30 ల్యాబ్ పరీక్షలు - ) ఈ ప్యాకేజీ అన్ని వయస్సుల వారికి అనుకూలంగా ఉంటుంది అని అన్నారు.గుండె, మధుమేహం,జనరల్ మెడిసిన్, నరాలు,మరియు ఇతర ప్రధాన వైద్య విభాగాలకు సంబంధించిన నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాయి అని అన్నారు.మీ ఆరోగ్యాన్ని ముందుగానే పరిరక్షించుకోవడం ఇప్పుడు చాలా అవసరం దానికోసం ప్రివెంటివ్ హెల్త్ చెకప్ ద్వారా మీరు మీ ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవచ్చని అన్నారు. మీ కుటుంబానికి మరియు మీ ఆరోగ్యానికి ఇది ఒక అమూల్యమైన అవకాశంగా భావించి అందరూ సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ ఎండీ డాక్టర్ శివ సుబ్రమణ్యం తెలిపారు.మీ ఆరోగ్యం మా కర్తవ్యమని భావిస్తూ ఈ వార్షికోత్సవం సందర్భంగా సమగ్ర కన్సల్టేషన్ ప్యాకేజీని పెట్టడం జరిగిందని అన్నారు.






# తెలంగాణ మాతృమూర్తిని తెలంగాణ తల్లిని మనం ఆవిష్కరించుకోబోతున్నాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఆవరణలో ప్రతిష్టాపన చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శాసనసభలో ప్రకటన చేశారు. "చరిత్ర ఉన్నంతవరకు తెలంగాణ ప్రజల గుండెల్లో మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే అంశాన్ని ఈ రోజు మీ అనుమతితో నేను పవిత్ర శాసనసభలో ప్రస్తావిస్తున్నానని.. పేర్కొంటూ..

"నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ తల్లి కంజాత వల్లి.. అన్న మహాకవి దాశరథి మాటలు నిత్య సత్యాలు తెలంగాణ జాతికి నిరంతర స్ఫూర్తి వ్యాఖ్యలు. ఈ భూ ప్రపంచంలోని ఏ జాతికైనా గుర్తింపు గౌరవం ఆ జాతి అస్తిత్వమే. అస్తిత్వానికి మూలం సంస్కృతి. ఆ సంస్కృతికి ప్రతిరూపమే తల్లి.

స్వరాష్ట్ర సుదీర్ఘ పోరాట ప్రస్థానంలో సకల జనులను, సబ్బండ వర్గాలను ఐక్యం చేసి నడిపించిన శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి. నాలుగు కోట్ల ప్రజల ఆలోచనను, ఆచరణను కార్యాచరణలన్నింటినీ ఒక చోటకు చేర్చి తెలంగాణ జాతి భావనకు జీవం పోసిన మాతృమూర్తి తెలంగాణ తల్లి. మనల్ని నిరంతరం చైతన్య పరిచే లక్ష్యసాధన వైపు నడిపించిన గొప్ప స్ఫూర్తి తెలంగాణ తల్లి.

అలాంటి తెలంగాణ తల్లి స్వరూపంపై పలు రూపాలు ఇప్పటికే జనబాహుళ్యంలో ఉన్నాయి. వాటిలో దేనికి ఇప్పటివరకు అధికారిక గుర్తింపు లేదు. అధికారికంగా మనం గౌరవించుకోలేదు. తెలంగాణ నేల స్వేచ్ఛ కోసం పిడికిళ్లు బిగించిన ఉత్తేజపు జ్వాల సకల జనులు ఒక్కటై గర్జించిన ఉద్వేగపు మాల.. అటువంటి అనేక ప్రజా పోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునే లక్ష్యంతో నేడు ప్రజా ప్రభుత్వం తెలంగాణ తల్లిని రూపకల్పన చేసి రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరణ చేసే ఉత్సవానికి శ్రీకారం చుట్టింది.

తెలంగాణ తల్లి అంటే ఒక భావన మాత్రమే కాదు. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ఆ భావోద్వేగానికి నిండైన రూపం మన తెలంగాణ తల్లి. ప్రజల మనోఫలకాలపై నిలిచిన తెలంగాణ తల్లి రూపాన్ని నేడు సచివాలయం సాక్షిగా ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధమైందని ఈ పవిత్ర శాసనసభ సాక్షిగా అందరికీ తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

తెలంగాణ తల్లి రూపకల్పనలో మన సంప్రదాయాలు, సంస్కృతులు చారిత్రక నేపథ్యాలను పరిగణలోకి తీసుకొని ఒక నిండైన రూపాన్ని తీర్చిదిద్దడం జరిగింది.

మన సంస్కృతికి అద్దం పడుతూ ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో మెడకు కంటె.. గుండు పూసల ఆహారంతో, చెవులకు బుట్ట కమ్మలతో, ముక్కు పుడకతో, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చ చీరలో, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు మెట్టలతో, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఎంతో హుందాతో కూడిన ఆహార్యంతో మన తెలంగాణ తల్లి రూపొందించబడినది.

కుడి చేతితో జాతికి అభయాన్నిస్తూ ఎడమ చేతిలో తెలంగాణ మాగాణంలో పండే సంప్రదాయ పంటలైన వరి జొన్నలు, సజ్జలు, మొక్కజొన్న పంటలతో మన సంస్కృతి, సంప్రదాయానికి నిలువెత్తు రూపంగా తీర్చిదిద్దడం జరిగింది.

తెలంగాణ తల్లి నిలుచున్న పీఠం మన చరిత్రకు దర్పణంగా రూపొందించాం. తెలంగాణ చిరునామానే ఉద్యమాలు పోరాటాలు, అమరుల ఆత్మ బలిదానాలు, దానికి సంకేతంగా పీఠంలో బిగించిన పిడికిళ్లను పొందుపరచడం జరిగింది.

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే సమున్నతంగా నిలబెట్టాలన్న లక్ష్యాన్ని గుర్తు చేస్తూ చేతులన్నీ కలిపి పీఠాన్ని మోస్తున్న తీరు తెలంగాణ పునర్నిర్మాణ రీతిని తెలియజేస్తున్నాయి.

తెలంగాణ తల్లి రూపకల్పనలో ఉపయోగించిన వర్ణాలకు కూడా ప్రత్యేకత ఉంది. గొప్ప తాత్వికత ఉంది. పీఠంలో, నీలి వర్ణం గోదావరి, కృష్ణమ్మలు తల్లీ నిన్ను తడపంగా... అన్న అందెశ్రీ గీతంలోని తెలంగాణ జలదృశ్యానికి ప్రతీకగా నిలుస్తుంది.

అలాగే ఆకుపచ్చ వర్ణం పచ్చని మా నేలలో పసిడి సిరులు పండంగా.. అన్న తెలంగాణ సస్యశ్యామల వ్యవసాయ కీర్తికి సంకేతంగా కనిపిస్తుంది. ఎరుపు వర్ణం మార్పుకు ప్రగతికి చైతన్యానికి ప్రతీక. బంగారు వర్ణం శుభానికి ఐశ్వర్యానికి సమృద్ధికి నిదర్శనంగా నిలబడుతుంది" అని ముఖ్యమంత్రి గారు వివరించారు.

ప్రకటనను ముగిస్తూ...

"నాలుగు కోట్ల ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాళ్ళ ఆలోచన ఏందో ఆ ఆలోచనలకు ప్రతిరూపమే ఈనాటి ప్రజా ప్రభుత్వం అందుకే ఈరోజు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే సచివాలయం.

సచివాలయం పరిపాలనకు గుండెకాయ. ఆ గుండెకాయ గుండెల్లోనే తెలంగాణ తల్లిని ఉంచాలి, ప్రతిష్టించాలి అని ప్రభుత్వం భావించి. ఈరోజు సాయంత్రం 06:05 నిమిషాలకు తెలంగాణ మాతృమూర్తిని తెలంగాణ తల్లిని మనం ఆవిష్కరించుకోబోతున్నాం" అని అన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవ కారకులు

నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. అప్పటి రాంకోఠిలోగల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానా ధిపతి రాజా పార్థసారథి అప్పా రావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. మరు నాటి నుంచే రంగారావు తెలుగు గ్రంథాలయ ఆవశ్యకతను తెలుగు ప్రజానీకానికి వివరించి చెబుతూ, మంచి గ్రంథాల సేకరణకు ఉపక్రమించారు. 1897 సంవత్సరంలో రంగారావు కొందరు మరాఠీ మిత్రుల సహ కారంతో చతుర్వేదములు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణములు, కావ్యాలు, నాటకాలు, ఇతర సంస్కృత గ్రంధాలతో కూడిన 'శ్రీ శంకర భగవద్ పూజ్య పాద గీర్వాణ మంజూష' అనే గ్రంథాలయాన్ని తమ ఇంటిలోనే నిర్వహించేవాడు. తొలుత కొంతకాలం తమ బంగళా లోనే నిర్వహించబడ్డ భాషా నిలయానికి రావిచెట్టు సహధర్మచారిణి లక్ష్మీ నరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయముకి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం. రావిచెట్టు రంగారావు (డిసెంబర్ 10, 1877 – జూలై 3, 1910) తెలంగాణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రముఖులు. రంగారావు 1877, డిసెంబర్ 10 న నరసింహా రావు, వేంకమాంబ దంపతులకు నల్లగొండ జిల్లా, దండంపల్లి గ్రామంలో జన్మించారు.

తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆయన వివాహం 13వ యేట లక్ష్మీ నరసమ్మతో జరిగింది. తల్లిదండ్రుల ఆస్తిపాస్తులు మొత్తం రంగారావుకు సంక్రమించగా, తండ్రి నుంచి సంక్రమించిన 'మున్సబుగిరి' స్వీకరించి 'మున్సబుదారు' అయ్యారు. తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలు నేర్చుకున్నారు. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం. మత, సాంఘిక, రాజకీయాల్లోనూ వారికి సరైన అవగాహన ఉండేది. రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, పిమ్మట విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించారు. సంస్కృత భాషపై ఆయనకు ఎనలేని గౌరవం. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి "శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష" అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురా ణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఆ గ్రంథా లయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించ బడింది. దాదాపు ఐదేండ్లపాటు కార్యదర్శిగా ఉన్నారు. ఎందరో దాతలవద్దకు వెళ్ళి చందాలు వసూలు చేసి, ఆరువందల రూపాయలు నిలువ చేశారు. హైదరాబాద్ లో శ్రీకృష్ణదేవరాయల పేరిట గ్రంథాలయం స్థాపించినట్టే, 1904 జనవరి 26న రాజా నాయిని వెంకటరంగారావు బహద్దూర్ సహకారంతో హనుమకొండ లో 'రాజరాజ నరేంద్ర' గ్రంథాలయాన్ని 1904 లో స్థాపించారు. ఆ గ్రంథా లయం కోసం అనేక ముద్రణా లయాలకు, గ్రంథ విక్రయ శాలలకు లేఖలు వ్రాసి అనేక గ్రంథాలు ఉచితంగా, కొన్ని సగం ధరకు, మరికొన్ని పాతికశాతం ధరకు తెప్పించి ఇచ్చారు. హనుమ కొండలో బ్రిటిష్ పోస్టాఫీసు లేనందున గ్రంథాలను, పత్రికలను తమ పేరున హైదరాబాద్‌కు తెప్పించి హనుమకొండకు పంపేవారు. అంతే కాకుండా భాషా నిలయానికి స్వంత గృహవసతి కల్పించడానికి కూడా రంగారావు చాలా కృషి చేశారు. మునగాల రాజు, కొమర్రాజు లక్ష్మణరావుల సహచర్యంతో రంగారావు మద్రాసుకు తరచూ వెళ్ళేవారు. అక్కడ 1905 లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి స్థాపించి పుస్తక ప్రచురణలు ప్రారంభించాలని నిర్ణయించారు. ముద్రణ మద్రాసులో లక్ష్మణరావు పర్యవేక్షణలో ఉండగా పుస్తకాలను చందాదారులకు చేర్చడం, వ్యాపార, రవాణా కార్యక్రమాలను రంగారావు హైదరాబాద్ నుండి స్వయంగా చేపట్టారు. కుటుంబ మంతా మద్రాసుకు తరలి వెళ్లి ఆర్నెల్లపాటు అక్కడే నివసిస్తూ గ్రంథ మండలిని అభివృద్ధికి కృషి చేశారు. రావిచెట్టు స్వదేశీ ఉద్యమాన్ని బలపరిచి, స్వదేశంలో తయారైన వస్తువుల ప్రచారానికి దృఢ సంకల్పంతో పనిచేశారు. భాషా నిలయానికి పత్రికలు, కొత్త గ్రంథాలు తెప్పించినంత మాత్రాన మాతృభాషాభివృద్ధి జరుగదని భావించి, భాషా నిలయానికి అనుబంధంగా ఒక పాఠశాలను నెలకొల్పి కొత్త పద్ధతిలో చరిత్ర, భూగోళం, గణితం మొదలైనవి తెలుగులోనే బోధించాలని ఆలోచన చేశారు. దానితో పది, పన్నెండు వేలమంది విద్యార్థులతో ఒక పాఠశాల ప్రారంభించారు. కానీ సభ్యులు చేసిన వాగ్దానాలు ఆచరణకు నోచుకోలేదు. రంగారావు చొరవ తీసుకుని, చందాల కోసం తిరుగలవలసి వచ్చింది. విద్యార్థులకు పలకలు, బలపాలు, పుస్తకాలు కొనిచ్చారు. ఫలితం లేక ఆ పాఠశాల మూత పడి పోయింది. లక్ష్మీ నరసమ్మ కూడా విద్యా వికాసానికి, సాంఘిక కార్యక్రమాలతో భర్తతో పాటు పాల్గొనేవారు. స్త్రీ విద్యకై ఇద్దరూ పాటుపడ్డారు. స్త్రీలకు కుట్టు పనులు మొదలయినవి నేర్పించి వారిలో నైపుణ్యాన్ని పెంచాలనీ విద్యాభివృద్ధి చేయూత లక్ష్యంతో 'ఆంధ్రమహిళా సంఘాన్ని స్థాపించి లక్ష్మీనరసమ్మనే దాని మొదటి అధ్యక్షురాలుగా బాధ్యతల్ని చేపట్టారు. ప్రతి శుక్రవారం వారి ఇంట్లోనే స్త్రీ విద్య, శిశుపోషణ, గృహ నిర్వహణ, పాతివ్రత్యము, ఐకమత్యము మొదలయిన అంశాలపై ఉపన్యాస కార్య క్రమాలు నిర్వహించే వారు. 1908 సంవత్సరంలో మూసీనదికి భయంకరమైన వరదలు వచ్చి హైదరాబాదు నగరాన్ని ముంచి వేయగా, ఎంతో ధన, ప్రాణనష్టం జరిగింది. ఆపద కాలంలో రంగారావు హైదరాబాద్ నగర ప్రజలకు సహాయపడి, నిరాశ్రయులైన వారికి, వసతి సౌకర్యాలు కల్పించారు. వీరు ఎంతోమంది పేద విద్యార్థులను తన ఇంట్లో వుంచు కొని ఉన్నత చదువులు చెప్పిం చారు. అలా వారి సహాయంతో పైకివచ్చిన వారిలో ఆదిరాజు వీరభద్రరావు లాంటి వారు ఉన్నారు. రావిచెట్టు రంగారావు జీవిత చరిత్రను ఆదిరాజు వీరభద్రరావు 1910 లో 'జీవిత చరితావళి' అనే గ్రంథంలో నిక్షిప్తం చేశారు. ఇది విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి పక్షాన 1911 లో ప్రచురితమైంది. మాతృభాష, గ్రంథాలయాల అభివృద్ధి కోసం, సర్వస్వము ధారపోసిన రంగారావు తన ముప్పై మూడో ఏటనే 1910 జూలై 3వ తేదీన ఆకస్మికంగా కన్నుమూశారు.

# ఆస్తుల కోసం మంచు ఫ్యామిలీలో గొడవలు



తిరుపతి, డిసెంబర్ 9, టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బడా ఫ్యామిలీ గా గుర్తింపు తెచ్చుకున్న కుటుంబాలలో మంచు మోహన్ బాబు కుటుంబం కూడా ఒకటి. క్రమశిక్షణకు మారుపేరైన ఈ కుటుంబంలో ఆస్తుల విషయంలో అన్నదమ్ముల మధ్య గొడవలు తారాస్థాయికి చేరుతున్నట్టు గత కొద్ది రోజులుగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. దీనికి తోడు మంచుమనోజ్ )రెండో వివాహం చేసుకోవడం ఇష్టంలేని మంచు విష్ణుదంపతులు కూడా మనోజ్ పెళ్లిలో గెస్ట్ గానే వచ్చి వెళ్ళిపోయారు. దీనికి తోడు మంచు విష్ణు.. మనోజ్ అనుచరుడి పైన దాడి చేసినప్పుడు, ఆ వీడియోని మనోజ్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఇద్దరి మధ్య గొడవలు ఉన్నాయని అప్పుడు బహిర్గతం అయింది.అయితే ఇప్పుడు తాజాగా మరో వార్త తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. గతంలో మంచు మనోజ్ ని మోహన్ బాబు గత కొన్నేళ్లుగా దూరంగా ఉంచుతున్నారనే వార్తలు రాగా.. ఇప్పుడు ఏకంగా మనోజ్ పై దాడి చేశారట.గాయాలతోనే హైదరాబాదులోని పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్లో తన తండ్రి మోహన్ బాబు పై కంప్లైంట్ ఇచ్చారు మంచు మనోజ్. అంతే కాదు ఆయన భార్య భూమా మౌనిక రెడ్డిపై కూడా మోహన్ బాబు దాడి చేసినట్లు పోలీసుల ఫిర్యాదులో తెలిపారు. గత కొద్ది రోజులుగా మంచు ఫ్యామిలీలో ఆస్తి తగాదాలు ఎక్కువగా వినిపిస్తున్న నేపథ్యంలో మంచు మోహన్ బాబుకు సంబంధించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు ఇతర ఆస్తుల పంపకాల విషయంలోనే అవకతవకలు జరిగాయని, దీంతో మంచు మనోజ్ తన ఫ్యామిలీకి దూరంగా ఉంటున్నాడని వస్తున్న వార్తలకు ఇది మరింత బలాన్ని చేకూర్చింది.

గత కొద్ది రోజులుగా మంచు కుటుంబంలో సభ్యుల మధ్య గొడవలు జరుగుతున్నాయంటూ వార్తలు బహిరంగంగా వైరల్ పైన విషయం తెలిసిందే. ముఖ్యంగా అన్నదమ్ములైన మంచు మనోజ్ మంచు విష్ణుమధ్య గొడవలు తారాస్థాయికి చేరినట్లు పెద్ద ఎత్తున వైరల్ అయిన విషయం తెలిసిందే. దీనికి తోడు మంచు మనోజ్ రెండో వివాహం చేసుకున్నప్పుడు కూడా మంచు విష్ణు దంపతులు బంధువుల లాగ వచ్చి వెళ్ళిపోయారు. ఇక తర్వాత తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని కప్పిపుచ్చే ప్రయత్నం చేసినా ప్రజలు మాత్రం నమ్మలేదనే చెప్పాలి.అయితే ఇప్పుడు తాజాగా మళ్లీ మోహన్ బాబు కుటుంబంలో గొడవలు జరిగినట్లు ఒక వార్త వైరల్ అవుతోంది. అంతేకాదు నటుడు మోహన్ బాబు పై మంచు మనోజ్ ఫిర్యాదు చేశారు. తన తండ్రి తనను కొట్టాడని పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో మంచు మనోజ్ కంప్లైంట్ చేశారు. ముఖ్యంగా శరీరం మొత్తం గాయాలతో మంచు మనోజ్ పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అంతేకాదు తనతో పాటు తన భార్యపై కూడా దాడి చేశారని తన తండ్రి మోహన్ బాబు పై ఫిర్యాదు చేశారు మంచు మనోజ్.అయితే మంచు మనోజ్ పై మోహన్ బాబు కూడా పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. మనోజ్ తనపై దాడి చేశాడని తన కొడుకు పై కంప్లైంట్ ఇచ్చారు మోహన్ బాబు. మొత్తానికైతే పరస్పర ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు ఈ విషయంపై ఎలాంటి యాక్షన్ తీసుకుంటారో తెలియాల్సి ఉందిఏది ఏమైనా సినీ ఇండస్ట్రీలో బడా ఫ్యామిలీ గా గుర్తింపు తెచ్చుకున్న వీరు ఆస్తుల కోసమే పరస్పర దాడులు చేసుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఆస్తులు, స్కూల్ వ్యవహారంలోనే ఈ దాడులు జరిగినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విషయం అటు సెలబ్రిటీలను ఇటు ఇండస్ట్రీని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురిచేసింది.ఇకపోతే గతంలో మంచు విష్ణు మనోజ్ అనుచరుడిపై దాడి చేయడాన్ని వీడియో తీసి, ఆ వీడియోను మనోజ్ సోషల్ మీడియాలో షేర్ చేయడంలో మంచు కుటుంబంలో గొడవలు మొదలయ్యాయని అందరూ అనుకున్నారు. ఆ తర్వాత మంచు మోహన్ బాబు చొరవ తీసుకొని ఆ వీడియోని డిలీట్ చేశారు. అయితే ఒకానొక సందర్భంలో అలీ షో లో పాల్గొన్న మంచు విష్ణు తో నీకు, నీ తమ్ముడికి మధ్య గొడవలు ఏంటి అంటూ అలీ ప్రశ్నించగా..మంచు విష్ణు కోపంగా.. రియాక్ట్ అయ్యాడు. వేసుకున్న కోట్ కూడా విప్పేస్తూ.. పర్సనల్ విషయాలు వాళ్లకెందుకు అంటూ నెటిజన్స్ ని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశాడు మంచు విష్ణు. మొత్తానికైతే గత కొద్ది రోజులుగా మంచు వారసుల మధ్య ఆస్తి గొడవలు జరుగుతున్నాయి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరగగా..ఇదే ప్రశ్నను ఆలీ అడిగాడు. దీనికి తోడు మంచు విష్ణు అలాంటి రియాక్షన్ ఇవ్వగా ఇప్పుడు మళ్లీ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడంతో సరికొత్త అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అయితే ఇలా వార్తలు వైరల్ అయ్యాయో లేదో వెంటనే మోహన్ బాబు కుటుంబం స్పందించి, ఈ వార్తలకు చెక్ పెట్టింది. మోహన్ బాబు, మంచు మనోజ్ పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారనే వార్తల్లో నిజం లేదు.. మంచు మనోజ్ దెబ్బలతో వచ్చి మరీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు కొంతమంది ఊహాజనితమైన కథనాలను ప్రచారం చేస్తున్నారు. ఎవిడెన్స్ లు లేకుండా అసత్య ప్రచారాలు చేయకండి అంటూ కొన్ని మీడియా ఛానల్స్ పై మంచి మోహన్ బాబు కుటుంబం ఫైర్ అయ్యిందికానీ ఈ విషయంపై తాజాగా డీసీపీ కన్ఫామ్ చేసినట్లు తెలుస్తోంది. డయల్ 100 కి ఇద్దరు ఫోన్ చేసి ఒకరి మీద ఒకరు ఫిర్యాదు చేసుకున్నారట. మహేశ్వరం పోలీస్ స్టేషన్లో డయల్ 100 కి కాల్ చేసినట్లు డీసీపీ తెలిపినట్లు సమాచారం. మోహన్ బాబు కాలేజీ యూనివర్సిటీ వ్యవహారాలు చూసుకునే వినయ్ తనపై దాడి చేసి కొట్టాడని, తన తండ్రి ప్రమేయంతోనే వినయ్ వినయ్ రౌడీ మూకలతో కలిసి తనపై దాడి చేశారు అని మనోజ్ తన కంప్లైంట్ లో పేర్కొన్నట్లు తెలిపారని తెలిసింది. మొత్తానికైతే గొడవలను మోహన్ బాబు కుటుంబం కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నా.. తనకు జరిగిన అన్యాయాన్ని బయటపెడుతున్నారు మంచు మనోజ్. ఇక ప్రస్తుతం ఈ విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

# కొడాలిపై కేసులు తిరగదోడుతున్న పోలీసులు

విజయవాడ, డిసెంబర్ 9, వైసీపీ అధికారంలో ఉన్నంత కాలం బూతులతో విపక్ష నేతలపై చెలరేగిపోయిన మాజీ మంత్రి, గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకు అప్పుడప్పుడూ బయటకు వచ్చి కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నా.. ఆయన మాటల్లో ఇది వరకటి ఫైర్ కనిపించడం లేదు. కేసుల భయంతోనే ఆయన సైలెంట్ అవుతున్నారన్నది ఓపెన్ సీక్రెట్టే. కొడాలి నాని సైలెంట్ మోడ్లో ఉన్నంత మాత్రాన మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ ఛాప్టర్లో ఆయన పేజీ చిరిగిపోలేదని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. కొడాలి నాని అనుచరులను పోలీసులు వరుసగా అరెస్టులు చేస్తున్నారు. అధికారంలో ఉండగా ఆ మాజీ మంత్రి గ్యాంగ్ చేసిన అరాచకాలపై పోలీసులు చర్యలు చేపట్టారు. తాజాగా 9 మంది కొడాలి నాని అనుచరులను గుడివాడ పోలీసులు అరెస్ట్ చేశారు. 2022 డిసెంబర్‌లో వార టీడీపీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై పెట్రోల్ ప్యాకెట్లతో దాడి చేసి అరాచకం సృష్టించారు. అప్పట్లో దానిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు.ఆ కేసుని తిరగదోడిన పోలీసులు వివిధ సెక్షన్ల కింద తిరిగి అభియోగాలు నమోదు చేసి కొడాలి నాని అనుచరులను అరెస్ట్ చేశారు. అప్పట్లో కొడాలి నాని అనుచరులకు గుడివాడ గడ్డం బ్యాచ్ అని పేరుండేది. ప్రస్తుత కేసులకు సంబంధించి .. ఆ గడ్డం బ్యాచ్‌లో కీ రోల్ పోషించిన కృష్ణాజిల్లా వైసీపీ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ పరారీలో ఉన్నాడట. అతను అస్సాం రాష్ట్రానికి పరారైనట్లు గుర్తించిన పోలీసులు ప్రత్యేక బృందంతో గాలింపుచర్యలు చేపడుతున్నారంట.వైసీపీ అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతల చేసినా అరాచకాలపై.. నమోదైన కేసులను పోలీసులు తిరగతోడుతున్నారు. వరుస అరెస్టులతో.. వైసీపీ అరాచక వాదుల వెన్నులో వణుకు మొదలైంది. వైసీపీ అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు చేసిన ఓవరాక్షన్ అంతా ఇంతా కాదన్న ఆరోపణలున్నాయి. ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా ఇష్టానుసారం వ్యవహరించారు. టీడీపీ కార్యకర్తలు మొదలుకుని నేతలు.. ఆఖరికి పార్టీ ఆఫీసులను కూడా ధ్వంసం చేసిన సందర్భాలు కోకొల్లలు. సీన్ కట్ చేస్తే.. ఐదంటే ఐదేళ్లలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో నాడు చెలరేగిపోయిన వారి భరతం పడుతున్నారు.ఇప్పటికే మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం, గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై జరిగిన దాడికి సంబంధించి వరుస అరెస్టులు జరుగుతుండగా.. కృష్ణా జిల్లా గుడివాడ టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారం బయటి తీశారు. దీంతో గుడివాడ వైసీపీ నేతలకు ఉచ్చు బిగుస్తోంది. మాజీ మంత్రి కొడాలి నాని టార్గెట్‌గా ఏపీ పోలీసులు చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వైసీపీ అధికారంలోకి ఉండగా కొడాలి నాని, ఆయన అనుచరులు గుడివాడ టీడీపీ నేతలు.. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావును తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొనకూడదని రావి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి మరీ వైసీపీ నేతలు బెదిరించారు. ఆఖరికి టీడీపీ కార్యాలయంలో ఉన్న రావి, ఇతర టీడీపీ నేతలపై కత్తులు, కర్రలు, ఇనుప రాడ్లు, పెట్రోల్ ప్యాకెట్లతో వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడికి తెగబడ్డారు. అయితే ఇంత జరుగుతున్నా అప్పటి సీఐ ప్రోద్బలంతో పోలీసులంతా కొడాలి గ్యాంగుకే కొమ్ముకాశారు.ఇప్పుడు సీన్ మారింది. దాడి తాలుకూ వీడియో ఫుటేజ్ ఆధారంగా నాటి దాడులపై కొడాలి నాని అనుచరులపై కేసులు నమోదు చేశారు. మరోవైపు గుడివాడ కే కన్వెన్షన్‌లో జరిగిన క్యాసినో వ్యవహారంపై నిజనిర్ధారణకు వచ్చిన టీడీపీ కమిటీపై జరిగిన దాడులకు సంబంధించి పోలీసులు తాజాగా విచారణ చేపట్టారు. కొడాలి నాని క్యాసినో వ్యవహారంపై గుడివాడ వచ్చిన నిజ నిర్ధారణ కమిటీ నేతలపై దాడులు జరిగిన అందరికీ తెలిసిందే. కార్లు ధ్వంసం, గుడివాడ టీడీపీ కార్యాలయంపై దాడి, ఫర్నిచర్ ధ్వంసం ఘటనలలో నాడు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని టీడీపీ నేతలపైనే పోలీసులు కేసులు నమోదు చేశారు.మొత్తానికి చూస్తే.. కొడాలి నాని టార్గెట్‌గా చర్యలకు ఏపీ పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే నానిపై పలు కేసులు నమోదయ్యాయి. తాజాగా కొడాలి నాని అనుచరులను అరెస్ట్ చేయడంతో కొడాలి నానికి ముహూర్తం పెట్టేసిననట్లే అంటున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత జగన్ ప్రజాక్షేత్రంలోకి వస్తానంటు?నారు. అప్పుడు ఆయన బయటకు వచ్చినప్పుడే కొడాలి నాని అరెస్టుకి ముహూర్తం పెడతారన్న టాక్ వినిపిస్తుంది.

# అనంతలో జేసీ జగడం

అనంతపురం, డిసెంబర్ 9, జేసీ ప్రభాకర రెడ్డి సొంత పార్టీ నేతలకే కాదు.. సొంత సామాజికవర్గం నేతలకు కూడా విలన్ గా మారారు. ఆయన పెట్టుకుంటున్న విభేదాలు ఆయనకు మరింత ఇబ్బందిని తెచ్చి పెడతాయంటున్నారు. అనంతపురం జిల్లాలో జేసీ కుటుంబానికి ఒక హిస్టరీ ఉంది. అదే సమయంలో జిల్లాలో అనేక నియోజకవర్గాల్లో జేసీ వేలు పెట్టడంతో అనేక మంది సొంత పార్టీ అంటే టీడీపీ నేతలే వ్యతిరేకమయ్యారు. జేసీ ప్రభాకర్ రెడ్డి తమ నియోజకవర్గాల్లో వేలు పెట్టడమేంటని పుటపర్తి, అనంతపురం, రాయదుర్గం, కల్యాణదుర్గం, శింగనమల నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నేతలనే తన శత్రువులుగా మార్చుకున్నారు. అక్కడ తన అనుచరులకు అందం ఎక్కించాలన్న ఆశతో ఆయన అక్కడ ఉన్న అసలైన నేతలకు దూరమయ్యారు. అందుకే గత ఎన్నికల్లో జేసీ కుటుంబానికి కేవలం తాడిపత్రి నియోజకవర్గమే అధినాయకత్వం ఇచ్చింది. అనంతపురం పార్లమెంటు స్థానం కావాలని భావించినా చంద్రబాబు నాయుడు అంగీకరించనది జిల్లా నేతల నుంచి జేసీ పై వస్తున్న వ్యతిరేకతే కారణం. ఇలా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో శత్రువులను పెంచుకుని కత్తి లేకుండా జేసీ యుద్ధం చేస్తున్నారు. జేసీ దివాకర్ రెడ్డి కొంత రాజకీయంగా యాక్టివ్ గా ఉన్న సమయంలో ఇంతటి వ్యతిరేకత లేదు. అయితే జేసీ ప్రభాకర్ రెడ్డి నాయకత్వ బాధ్యతలను తీసుకున్న తర్వాతే ఎక్కువ విభేదాలు తలెత్తాయని అంటారు. జేసీ దివాకర్ రెడ్డి?తో పోలిస్తే ప్రభాకర్ రెడ్డి దూకుడుగా ఉండటమే కాకుండా, మాటలు కూడా కటువుగా ఉండటంతో పార్టీ నేతలే ఆయనకు దూరంగా ఉండటం ప్రారంభించారు. ఎవరూ ఆయన వద్దకు వెళ్లి పలకరించే సాహసాన్ని కూడా చేయరు. కనీసం ఆయనను పార్టీ నేతగా చూసే అవకాశాన్ని కూడా వారు ఇవ్వడం లేదు. ఏమాత్రం తాము తగ్గినట్లు కనిపిస్తే తమ నియోజకవర్గంలో ఎక్కడ వేలుపెడతారో? అన్న సందేహంతో జేసీ తో అంటీముట్టనట్లు వ్యవరిస్తున్నారు. పార్టీ అధినాయకత్వానికి లెక్కకు మించిన సార్లు ఫిర్యాదుకూడా చేశారు. అయితే తాడిపత్రిలో ఉన్న బలం, బలగాన్ని పార్టీ హైకమాండ్ ఆయనకు ఆ మాత్రం ప్రయారిటీ అయినా ఇస్తుందన్నది వాస్తవం. మరోవైపు తాజాగా బీజేపీకి చెందిన ఆదినారాయణరెడ్డి తో కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి వైరానికి దిగారు. కడప ఆర్టీపీపీ విషయంలో నేరుగా కయ్యానికి దిగడంతో ఇప్పుడు ఆది వర్గం కూడా జేసీ పై గుర్రుమంటోంది. కడప జిల్లాలో జేసీ పెత్తనమేంటని ఆయన ప్రశ్నిస్తున్నారు. అయితే ఇందుకు జేసీ ససేమిరా అనడంతో ఇది చినికి చినికి గాలివానలా మారి ముఖ్యమంత్రి వద్దకు పంచాయతీ చేరింది. పంచాయతీకి కూడా రాకుండా జేసీ ప్రభాకర్ రెడ్డి దూరంగా ఉండి నేనింతే నని సంకేతాలను పంపడంతో ఫ్లై యాష్ విషయంలో చివరకు ఆదినారాయణ రెడ్డి వర్గానిదే పై చేయిగా మారింది. రాజీ దోరణి అనేది ఉండదు. అలాగే సంయమనంతో సమస్యను పరిష్కరించుకుందామన్న ధ్యాస ఉండదు. కేవలం దూకుడుగా వెళ్లి తనకు కావాల్సిన పనిని తాను చేసుకుందామని ఆయన భావించడమే ఇప్పుడు జేసీ వర్గానికి మింగుడు పడటం లేదు. కానీ ఆయన వద్ద నేరుగా ప్రస్తావించలేని కొందరు తమ వ్యాపారాల కోసం ఇతర మార్గాలన చూసుకుంటున్నారు. ఆదినారాయణ రెడ్డి పేరుకు బీజేపీలో ఉన్నా ఆయనకు టీడీపీలో ఉన్న నేతల మద్దతు పుష్కలంగా ఉండటంతో జేసీ బూడిద కాంట్రాక్టు విషయంలో ఒంటరియ్యారనే చెబుతున్నారు?. అందుకే పార్టీ అధినాయకత్వం కూడా ఆది నారాయణ రెడ్డి వెంట ఉండటంతో జేసీకి అర్థమయినా ఆయన దూకుడు మాత్రం ఆగడం లేదు. . ఇక తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని నియోజకవర్గంలోకి అడుగు పెట్టకుండా చేస్తున్నారు. సరే.. ఆయనంటే నియోజకవర్గంలో శత్రువుగా పరిగణించవచ్చు. కానీ అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి తో కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి గొడవకు దిగారు. అనంతపురంలో కళాశాల స్థలాన్ని అనంత వెంకట్రామిరెడ్డి ఆక్రమించకున్నారని, దానిని తిరిగి తాను ప్రభుత్వం స్వాధీనం చేస్తానని చెబుతున్నారు. దీంతో సొంత సామాజికవర్గం నేతలతో ఈ గొడవలేంటని పలువురు నచ్చ చెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ జేసీ ఆగడం లేదు. తాను అనుకున్న దారిలోనే ఆయన వెళుతున్నారు తప్పించి ఎవరి సలహాలు స్వీకరించకపోతుండటం కూడా జేసీ ప్రభాకర్ రెడ్డిపై కొంత వ్యతిరేక రెడ్డి సామాజికవర్గంలో పెరగడానికి కారణమయిందని చెప్పాలి.

జేసీ ప్రభాకర్ రెడ్డి తాను తాడిపత్రి వరకూ పరిమితమయి అక్కడే రాజకీయాలు చేసుకుంటే ఎవరికీ ఇబ్బంది ఉండదు. కానీ అదే తాను అన్ని నియోజకవర్గాల్లో వేలు పెట్టాలని చూస్తూ అందరూ ఏకమై జేసీని ఏకాకిని చేయడం ఖాయంగా కనిపిస్తుంది. ఇప్పటికే జేసీ ఏకాకి అయ్యారన్న వారు అనేక మంది ఉన్నారు. మరి జేసీ ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకుంటారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# మళ్లీ రైతుల ఆందోళనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9, (న్యూస్ పల్స్) రైతులు మరోసారి పోరుబాట పట్టారు. గతంలో రైతు చట్టాలకు వ్యతిరేకంగా దాదాపు ఏడాదిపాటు పోరాటం చేశారు. తాజాగా పంజాబ్, హర్యానా రైతులు మరోమారు ఉద్యమానికి సిద్ధమయ్యారు. న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా చలో ఢిల్లీ పేరుతో పాదయాత్రకు సిద్ధమయ్యారు.పంజాబ్, హర్యానా రైతులు మళ్లీ పోరుబాట పట్టారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దేశ రాజధాని ఢిల్లీ బాట పట్టారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతోపాటు డిమాండ్లు నెరవేర్చాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే వేలాది మంది రైతులు ఢిల్లీ సరిహద్దులోని శంభుకు చేరుకున్నారు. తాజాగా శంభు, ఖనౌరీ సరిహద్దుల నుంచి రాజధాని ఢిల్లీకి పాదయాత్ర చేయాలని రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. అయితే ఖనౌరి పాయింట్ వద్ద ఉన్న రైతులను ఢిల్లీకి అనుమతించే తేదీ ఇంకా నిర్ణయించలేదు. రైతుల మార్చ్ నేపథ్యంలో హర్యాన ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. సరిహద్దుల్లో కేంద్ర పారామిలటరీ బలగాలను మోహరించింది. అదనంగా మూడంచెల బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఐదుగురు అంతకన్నా ఎక్కువ మంది గుమి కూడకుండా నిషేధాజ్ఞలు విధించారు.రైతు నాయకుడు కిసాన్ మజ్దూర్ మోర్చా సమన్వయకర్త శర్వణ్‌సింగ్ పాంథేర్ మాట్లాడుతూ రైతులు ట్రాక్టర్లు, ట్రాలీలు తేకుండా కేవలం కాలినడకన ఢిల్లీకి వెళ్తారన్నారుజ శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు శంభు సరిహద్దు నుంచి 101 మంది రైతులతో పాదయాత్ర ప్రారంభిస్తామని వెల్లడించారు. ఢిల్లీకి మార్చ్ సాగుతుందని తెలిపారు.ఇదిలా ఉంటే.. రైతుల ఉద్యమానికి ఖాప్ పంచాయతీలు, వ్యాపారులు మద్దతు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్రంలో నాలుగు రౌండ్ల చర్చలు జరిపామని, కానీ ఫిబ్రవరి 18 నుంచి ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసమే ఈ యాత్ర చేసైఉ?తన్నామన్నారు. పాదయాత్రను అడ్డుకుంటే.. అది తమ నైతిక విజయమన్నారు.


# ఆ నోట్ల కట్టలు ఎక్కడవి...

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అదానీ వివాదంపై విపక్షాలు రచ్చ రచ్చ చేస్తున్న వేళ ఉభయసభలు వరుసగా వాయిదా పడుతున్నాయి. ఇలాంటి తరుణంలో రాజ్యసభలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ కి కేటాయించిన సీటులో భారీగా 500 నోట్ల కట్టలు దొరికాయిశీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో సీటు నెంబర్ 222 వద్ద నోట్ల కట్ట దొరకడం దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది.రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించిన సీటు కావడంతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. రాజ్యసభ ఛైర్మన్ ఆ నోట్ల కట్ట వ్యవహారంపై విచారణకు ఆదేశించినట్టు ప్రకటించగా.. ఆ నోట్ల కట్టకు, తనకు సంబంధం లేదని ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ వివరణ కూడా ఇచ్చారు. ఇప్పుడు తాజాగా వెలుగుచూసిన 'నోట్ల కట్ట' ఉదంతం తర్వాత ఎలాంటి మార్పులు జరుగుతాయోనన్న చర్చ కూడా మొదలైంది.ఇటీవల కాలంలో పార్లమెంట్ లో సభ కార్యకలాపాలు ముగిసిన తర్వాత సీటు నంబర్ 222 నుండి నోట్ల కట్ట కనిపించింది. ఇది రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ ప్రకటన. డిసెంబర్ 6, శుక్రవారం, పార్లమెంట్ శీతాకాల సమావేశాల 10వ రోజు. కార్యక్రమాలు ప్రారంభమైన వెంటనే జగ్‌దీప్ ధన్‌ఖర్ చేసిన ఈ ప్రకటనతో పార్లమెంట్‌లో పెద్ద దుమారం చెలరేగింది. గందరగోళం ఎంతగా పెరిగిందంటే ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపించాలని రాజ్యసభ ఛైర్మన్ కోరారు.సభా కార్యకలాపాలు డిసెంబర్ 5న ముగియగానే సీటు నంబర్ 222 వద్ద నోట్ల కట్ట కనిపించిందని ఛైర్మన్ తెలిపారు. ఈ సీటును కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించారు. రూ.500 నోట్లు 100 నోట్లు ఉన్నట్లు తెలుస్తోందని రాజ్యసభ ఛైర్మన్ తెలిపారు. కాగా, తాను పార్లమెంటుకు రూ.500కు మించి తీసుకుని రానని సింఘ్వీ చెప్పారు. పార్లమెంట్ సభ్యులు తమ వెంట సభ లోపలికి డబ్బులు తీసుకెళ్లడంపై ఎలాంటి నిషేధం లేదు. అయితే ఆ డబ్బును సభలో ప్రదర్శించడంపై మాత్రం ఆంక్షలు, నిబంధనలు అమలవుతున్నాయి. ఇందుకు 2008లో జరిగిన "ఓటుకు నోటు" వివాదమే కారణం. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (జఖం) ప్రభుత్వం అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకుంది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన సీపీఐ(ఎం) ఈ కూటమికి మద్దతును ఉపసంహరించుకుంది. దీంతో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టగా.. దాన్నుంచి గట్టెక్కడం కోసం నాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రత్యర్థి క్యాంపు ఎంపీలకు లంచం ఇచ్చి వ్యతిరేకంగా ఓటు వేయకుండా వ్యూహం రచించింది. ఈ ప్రయత్నాన్ని బీజేపీ ఎంపీలు బయటపెడుతూ.. సభలోపలకు నోట్ల కట్టల సంచిని తీసుకొచ్చి సభ జరుగుతుండగానే వాటిని ప్రదర్శించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీల అవినీతి, నేతలు అమ్ముడుపోవడం వంటి పలు అంశాలపై అంతర్జాతీయ స్థాయిలో కథనాలు వెలువడ్డాయి. సభ లోపల జరిగే తంతు దేశ ప్రతిష్టకు భంగం కలిగించకుండా ఉండడం కోసం అప్పటి నుంచి పెద్ద మొత్తంలో డబ్బును సభ లోపలికి తీసుకెళ్లకుండా నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చారు.ఇంత రచ్చకు కారణమైన నోట్ల కట్టకు సంబంధించి పార్లమెంట్‌లో ఎలాంటి నిబంధనలు ఉన్నాయో తెలుసుకుందాం.. ఎంపీలు తమ వెంట ఎంత డబ్బు తీసుకెళ్లవచ్చు, వారిని పార్లమెంటుకు తీసుకెళ్లకుండా నిషేధం ఎందుకు విధించారో కూడా చూద్దాం.నోట్ల కట్టలు తెచ్చుకుని రచ్చ సృష్టిస్తున్నా.. దీనికి సంబంధించి ఎలాంటి నిబంధనలు లేవు. ఏ ఎంపీ అయినా ఎంత డబ్బుతో అయినా సభలోకి రావచ్చు. పార్లమెంట్ హౌస్ లోపల ఆహార దుకాణాలు, బ్యాంకులు కూడా ఉన్నాయి. చాలా మంది నాయకులు ఈ బ్యాంకు నుంచి డబ్బులు విత్‌డ్రా చేస్తూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంటు లోపల నోట్లను తీసుకెళ్లడం నిబంధనలకు విరుద్ధం కాదు. అయితే, సభ లోపల పెద్ద మొత్తంలో డబ్బును ప్రదర్శించడం ఖచ్చితంగా నిషేధం. పార్లమెంటు లోపల డబ్బును ఉపయోగించడం లేదా ప్రదర్శించడం దాని గౌరవాన్ని దెబ్బతీస్తుంది. 2008లో బీజేపీ ఆ సంవత్సరం కరెన్సీ నోట్లను తీసుకుని పార్లమెంటుకు చేరుకున్నప్పుడు ఈ నిబంధన మరింత పటిష్టంగా అమలు చేయబడింది.ఎంపీలు చిన్న పర్సు లేదా అవసరమైన వ్యక్తిగత వస్తువులతో కూడిన బ్యాగ్ వంటి వ్యక్తిగత వస్తువులను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. సభ పనితీరుపై ప్రభావం చూపనంత కాలం. మహిళా ఎంపీలు హ్యాండ్‌బ్యాగ్‌లు తీసుకెళ్లేందుకు అనుమతించారు. కానీ అది వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఉపయోగించాలనే షరతుపైనే. వ్యాలెట్లు లేదా చిన్న బ్యాగ్‌లను తీసుకెళ్లడంపై ఎటువంటి పరిమితి లేదు, ఇవి ప్రొసీడింగ్‌లకు ఆటంకం కలిగించవు.శాసన ప్రయోజనాల కోసం అవసరమైన పత్రాలు, గమనికలు, నివేదికలు లేదా బిల్లులు తీసుకెళ్లడానికి అనుమతించబడతాయి.స్పీచ్ పేపర్: డిబేట్ లేదా డిస్కషన్‌లో పాల్గొనేందుకు సిద్ధం చేసిన స్పీచ్ పేపర్ఎలక్ట్రానిక్ పరికరాలు: ఎంపీలు ముందస్తు అనుమతి తర్వాత మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌లను తమ వెంట తీసుకెళ్లవచ్చు.రిఫ్రెష్‌మెంట్స్: ప్రొసీడింగ్ సమయంలో నీరు, తేలికపాటి స్నాక్స్ అనుమతించబడతాయి.అసభ్యకరమైన లేదా అనుచితమైన అంశాలు: సభకు లేదా దాని కార్యకలాపాలకు అవమానకరంగా భావించే ఏదైనా ఖచ్చితంగా నిషేధించబడింది.నిరసన మెటీరియల్: నిరసన కోసం ఉపయోగించే ప్లకార్డులు, పోస్టర్లు లేదా బ్యానర్లు వంటి వస్తువులను పార్లమెంటు లోపలికి తీసుకెళ్లకూడదు.పెద్ద మొత్తంలో నగదు: నగదు కట్టలు, ముఖ్యంగా పెద్ద మొత్తంలో తీసుకెళ్లడం ఖచ్చితంగా నిషేధించబడింది.అనధికార ఎలక్ట్రానిక్ పరికరాలు: రికార్డింగ్ లేదా ఫోటోగ్రాఫ్ తీయడానికి ఉపయోగించే పరికరాలను అనుమతి లేకుండా పార్లమెంట్ లోపల తీయకూడదు.

# మహారాష్ట్రలో రేవంత్ కు మైనస్...
# జార్ఖాండలో లో మల్లుకు ప్లస్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోలాపూర్ సిటీ నార్త్, సౌత్ చంద్రపూర్, భోకార్, సోలాపూర్ సౌత్, నాయగావ్, నార్త్ నాందేడ్ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతాలు వస్త్ర పరిశ్రమకు, ఆలుగడ్డల సేద్యానికి ప్రసిద్ధి చెందినవి. ఇవి తెలంగాణతో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఇక్కడ తెలుగు వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. తెలంగాణతో బంధుత్వం కలిగిన వారి సంఖ్య కూడా భారీగానే ఉంటుంది. అయితే తెలుగువారి ఓట్లను క్యాష్ చేసుకోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా రేవంత్ రెడ్డితో ప్రచారం చేయించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంతాలకు సరిహద్దున ఉన్న తెలంగాణ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను మట్టికరిపించి భారీగా అసెంబ్లీ స్థానాలను సొంతం చేసుకుంది. ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లోనూ అదే స్థాయిలో ఫలితాలు రావడంతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ పై ఆశలు పెంచుకుంది. అధిష్టానం ఆదేశాలతో రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విమర్శలు చేశారు. కేంద్రం చేస్తున్న తప్పిదాలను ఎండగట్టారు. అయితే ఈ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది.. ఏ ఒక్క నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వలేకపోయారు. ఈ నియోజకవర్గాలలో బిజెపి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. దీంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శలు చేస్తున్నారు.తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఏఐసిసి సీనియర్ పరిశీలకుడిగా జార్ఖండ్ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఎన్నికల సరళిని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పార్టీ నాయకులకు సూచనలు చేశారు. ఈ వివరాలను పార్టీ హైకమాండ్ కు వెల్లడించారు. అధిష్టానం నిర్ణయాలను కిందిస్థాయిలో అమలు చేశారు. ఫలితంగా జార్ఖండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి విజయం సాధించింది.. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ఝార్ఖండ్ ముక్తి మూర్చ స్పష్టమైన లీడ్ సాధించింది. భట్టి తో పాటు సీనియర్ నాయకులు తన్వీర్ అన్వర్, అల్లాపూర్ కృష్ణ కూడా అబ్జర్వర్ పాత్రలను పోషించారు. జార్ఖండ్ రాష్ట్రంలో జార్ఖండ్ ముక్తి మూర్ఛ, కాంగ్రెస్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం కావడంతో.. భట్టి విక్రమార్క రాంచి చేరుకున్నారు. ఎన్నికల ఫలితాల సరళిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. నాయకులతో మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే జార్ఖండ్ రాష్ట్రంలో మంత్రివర్గం కూర్పు కు సంబంధించి ఒక నివేదికను భట్టి విక్రమార్క అధిష్టానానికి చేరవేర్చారని తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రచారం సాగించిన రాష్ట్రాలలో.. ముఖ్యమంత్రికి ప్రతికూల ఫలితాలు రాగా, ఉపముఖ్యమంత్రికి అనుకూల ఫలితాలు రావడం విశేషమని భారత రాష్ట్ర సమితి నాయకులు పేర్కొంటున్నారు. సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తూ.. భట్టి విక్రమార్కపై అభినందనలు కురిపిస్తున్నారు.

# ఈరోజు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




ప్రతి మనిషి మనిషిగా జీవించడానికి కొన్ని హక్కులు ఉండాలి. ఇందులో జాతి, భాష, కుల, మతాలకతీతంగా మనిషిగా జీవించే హక్కు కలిగి ఉండడమే ప్రధాన ఉద్దేశ్యం.అలాంటి మానవ హక్కుల దినాన్ని 10 డిసెంబర్ 1948న ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అప్పటినుండి ప్రతిసంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 10వ తేదీ ని అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. వివక్షత లేనటువంటి మానవ సమాజ నిర్మాణమే ఈ అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ లక్ష్యం.అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబరు 10న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. ఐదేళ్ళకోసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మానవ హక్కులకు సంబంధించినవారికి ఇచ్చే పురస్కారం, అలేగా అత్యున్నత నోబెల్ బహుమతి అందుకున్నవారిని ఈరోజున సత్కరిస్తారు.1948, డిసెంబరు 10న ఐక్యరాజ్య సమితి విశ్వమానవ హక్కుల ప్రకటన చేసింది. అందువల్ల డిసెంబర్ 10వ తేదీని అంతర్జాతీయ మానవహక్కుల దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకొంటారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడంకోసం కోర్టులతోపాటు మానవ హక్కుల కమిషన్‌లు ఏర్పాటుచేయబడ్డాయి. భారతదేశంలో ..క్రీ.శ.1215లో ఇంగ్లండ్ అప్పటి రాజు జాన్ విడుదల చేసిన 'మాగ్నా కార్టా' మొట్టమొదటి మానవ హక్కుల ప్రకటన నుండే భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు రూపొందాయి. 1993లో రూపొందిన మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1994, జనవరి 8నుండి అమలులోకి వచ్చింది.

# కొత్త ఎత్తులతో పాకిస్తాన్..


## బలగాల అదుపులో 10 మంది

శ్రీనగర్, డిసెంబర్ 9, నిరంతరం భారత్‌పై కుట్రలు చేస్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోన్న దాయాది మరో కొత్త పన్నాగానికి తెరతీసింది. భారత్ జైళ్లలోని కరుడుగట్టిన ఉగ్రవాదులతో సంప్రదింపులు, వారికి కీలక సమాచారాన్ని చేరవేసేందుకు ఆ దేశ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్ బానిసలుగా లేదా మానసిక స్థితి సరిగ్గాలేని వ్యక్తుల్లా నటిస్తూ ఐఎస్ఐ ఏజెంట్లు కొందరు దేశంలోకి చొరబడుతున్నట్టు తెలుస్తోంది. గత జులై నుంచి దాదాపు పది మంది పాకిస్థానీలు పీవోకే నుంచి భారత్‌లోని ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. సరిహద్దులు దాటి ప్రవేశించిన వీరు ప్రస్తుతం జమ్మూ, పంజాబ్, రాజస్థాన్‌లలోని జైళ్లలో ఉన్నట్లు చెప్పారు. వీరి చొరబాటు వెనుక భారీ ఎజెండానే ఉందని తెలిపారు. దేశంలోకి చొరబడిన పాక్ పౌరులను ఐఎస్ఐ ఏజెంట్లుగా భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి. భారత్ జైళ్లలో ఉన్న పాక్ ఖైదీలకు కీలక సమాచారం చేరవేయడానికి వీరిని కొరియర్లుగా ఐఎస్ఐ వాడుకున్నట్టు సమాచారం. భద్రతా బలగాల ప్రశ్నలకు దీటుగా సమాధానమిచ్చి తప్పించుకునే పద్ధతుల్లోనూ వీరు శిక్షణ పొందినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని అధికారులు అంటున్నారు. వారి అనుమానాస్పద తీరు, తప్పించుకునే ధోరణి చూస్తే చొరబాటు వెనుక భారీ కుట్రకోణం ఉన్నట్లు అర్థమవుతోందని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగిస్తే వారి కుట్రలు బయటపడుతాయన్న ఆలోచనతోనే ఐఎస్ఐ కొత్త మార్గాలను అనుసరిస్తోందని చెప్పారు. ఈ వ్యూహంలో మహిళలు, మైనర్లను సైతం ఐఎస్ఐ ఉపయోగించుకుంటున్నట్లు సమాచారం. డ్రగ్స్ అక్రమ రవాణాకు సైతం వీరిని పాకిస్థాన్ వాడుకుంటోన్నట్టు బావిస్తున్నారు. ఇటీవల పంజాబ్ సరిహద్దులో పట్టుబడిన ఓ మైనర్‌ను పాకిస్థాన్ బాలుడిగా గుర్తించారు. అతడు ఉద్దేశపూర్వకంగానే దేశం దాటినట్లు తెలుస్తోంది. అలాగే, రాజస్థాన్‌లో ఇటీవల భద్రతా బలగాలకు చిక్కిన ఓ పాకిస్థానీ మతిస్థిమితం లేనట్లు కనిపించాడు. కానీ, అనుమానం వచ్చి.. తమదైన శైలిలో విచారించడంతో అసలు నిజం బయటపడింది. పాక్‌లోని ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లు తనను ఏజెంట్‌గా పెట్టుకున్నట్టు వెల్లడించాడు. భారత్‌లోకి డ్రగ్స్ సరఫరాతో పాటు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌కు (బీఎస్ఎఫ్) సంబంధించి కీలక సమాచారం కూడా అతడు సేకరిస్తున్నట్టు తేలింది. అలాగే, లాహోర్‌కు చెందిన మహమ్మద్ అసద్ అనే యువకుడు బైక్‌పై వచ్చి బోర్డర్ దాటేందుకు ప్రయత్నించి.. ఉద్దేశపూర్వకంగానే బీఎస్ఎఫ్ సిబ్బంది చేతిలో అరెస్టు అయ్యేందుకు వేచి చూసినట్లు తెలిసింది. విచారణలో అతడు ప్రియురాలి విషయంలో కుటుంబంతో గొడవపడి వచ్చినట్టు చెప్పాడు. అయితే, అతడి తీరు అనుమానాస్పందంగా ఉండటంతో అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. అయితే, అతడి కదలికలపై నిఘా పెట్టగా ఐఎస్ఐ కొరియర్‌గానే అనుమానం కలుగుతోందని అధికారులు తెలిపారు. తదుపరి విచారణ కోసం కస్టడీని పొడిగించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అక్టోబరులో షాహిద్ ఇమ్రాన్ (31) మరో పాక్ జాతీయుడు జమ్మూ సెక్టార్‌లో చొరబాటుకు ప్రయత్నించాడు. తాను కాళీ మాత ఆలయాన్ని దర్శించుకోడానికి వచ్చినట్టు చెప్పాడు. అనేక మార్గాల ద్వారా భారత్‌లో కోవర్టు ఆపరేషన్ల కోసం దాయాది ప్రయత్నాలు చేస్తూనే ఉంది. 1990, 2000ల దశకాల్లో ఇరు దేశాల మధ్య నడిచే సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌ను ఆధారంగా చేసుకొని ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడేది. సవారీ ఆపరేటర్ల పేరుతో డ్రగ్స్ స్మగ్లింగ్, జమ్మూ, పంజాబ్‌లలో ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చడంలో వారే కీలక పాత్ర పోషించినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే, అధికారుల చర్యలతోపాటు చాలా మందిని అరెస్టు చేయడం ద్వారా ఈ తరహా కార్యకలాపాలకు గణనీయంగా అడ్డుకట్టపడింది. దీంతో కొత్త మార్గాలు అన్వేషిస్తోన్న పాక్ గూఢచారులు... కొత్త వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

# నోబెల్ బహుమతి వ్యవస్థాపకుడు, స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్

-నేడుఆయన వర్ధంతి

-నోబెల్ పురస్కారం ఈయన పేరుమీదన స్థాపించబడింది




ఆల్‌ఫ్రెడ్ బెర్నార్డ్ స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త, ఇంజనీరు, ఆవిష్కారకుడు, మిలిటరీ ఆయుధాల తయారీదారు, డైనమైట్ ఆవిష్కారకుడు. ఒక పాత ఇనుము, స్టీల్ మిల్లును తీసుకొని బొఫోర్స్ అనే మిలిటరీ ఆయుధాలను తయారు చేసే కంపెనీ స్థాపించాడు. ఈయన ఆఖరి వీలునామాలో నోబెల్ బహుమతి స్థాపన కొరకు చాలా పెద్ద మొత్తంలో ధనాన్ని కూడగట్టాడు. కృత్రిమ మూలకము నోబెలియం ఇతని పేరు మీదుగా నామకరణం చేసారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మూడవ సంతానం. ఈయన స్వీడన్ దేశంలోని స్టాక్‌హోంలో అక్టోబర్ 21 1833లో జన్మించాడు.ల్ఫ్రెడ్ తండ్రి ఇమాన్యుయెల్ ఇంజనీరు. తరువాత ఇతని కుటుంబంతో 1842లో సెయింట్ పీటర్స్‌బర్గ్ చేరుకున్నాడు.ల్ఫ్రెడ్ రసాయన శాస్త్ర అధ్యయనం ప్రొఫెసర్ నికోలాయ్ నికోలవిచ్ జినిన్ వద్ద ప్రారంభించాడు. నేడు భౌతిక, రసాయన, వైద్య, శాంతి విభాగం శాస్త్రాలలోనే కాకుండా... సాహిత్యం, శాంతి రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందిస్తున్న ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ పురస్కారం ఈయన పేరుమీదన స్థాపించబడింది. డిసెంబర్ 10, 1896, సన్రీమో, ఇటలీలో మరణించారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ 1895 నాటి వీలునామా ప్రకారం 1901లో ఈ పురస్కారం ప్రారంభించబడింది (నోబెల్ మరణించిన 5 సంవత్సరాల తరువాత). ఆల్‌ఫ్రెడ్ నోబెల్ గౌరవార్థం ఆర్థిక బహుమతి మటుకు 1969 నుండి బ్యాంక్ ఆఫ్ స్వీడన్ ద్వారా ఇవ్వడం జరుగుతోంది. నోబెల్ శాంతి బహుమతి ను మాత్రము నార్వే రాజదానీ ఓస్లో లో ప్రదానం చెస్తారు ఈ ఆరు బహుమతులు అత్యధిక పారితోషికంతో పాటు పేరు ప్రఖ్యాతలకు నిదర్శనం. ప్రతీ సంవత్సరం, ఒక్క శాంతి బహుమానం తప్ప మిగతా ఐదు బహుమతులు నోబెల్ వర్ధంతి అయిన డిసెంబరు 10 నాడు, స్టాక్‌హోంలో ఇవ్వబడతాయి. వివిధ రంగాలలో విశేషమైన కృషి, పరిశోధనలు చేసిన, విప్లవాత్మక విధానాలు, పరికరాలతో శాస్త్రాన్ని ముందంజ వేయించిన, మానవ సమాజానికి ఆ శాస్త్రంతో అత్యంత సహాయాన్ని అందించిన వ్యక్తులకు, సంస్థలకు శాంతి బహుమతి మాత్రమే ఇవ్వబడుతుంది.

# చేనేత కార్మికుల అకౌంట్లలోకి డబ్బులు!

హైదరాబాద్, డిసెంబర్ 9, తెలంగాణలో నేతన్నలు అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఆర్థిక సమస్యలతో ఎంతోమంది తనువు చాలిస్తున్నారు. అటు ఆశించిన స్థాయిలో రాబడి లేదు. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేతన్నలకు ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించింది. సెప్టెంబరు 9న హైదరాబాద్‌లో జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. దీంతో నేతన్నలు ఆశగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు సీఎం ఆదేశాలతో అధికారులు కదిలారు. చేనేత శాఖ రుణమాఫీపై కసరత్తు చేపట్టిందిరుణమాఫీ అమలుకు రూ.58 కోట్లు అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు చేనేత శాఖ ప్రతిపాదనలు రూపొందించి నిధుల విడుదల కోసం ఆర్థికశాఖకు దస్త్రం పంపింది. గత ప్రభుత్వం 2017 మార్చి 31 వరకు రుణమాఫీ అమలు చేసింది. దీంతో 2017 ఏప్రిల్ నుంచి 2024 మార్చి 31 వరకు ఉన్న రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలోని బ్యాంకులు, చేనేత కార్మికులు, సంఘాలు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల సమాచారాన్ని.. జిల్లాల నుంచి ప్రభుత్వం సేకరించింది. ఆ వివరాల ప్రకారం.. 7,250 మంది కార్మికులకు రూ.40.10 కోట్ల వ్యక్తిగత రుణాలు, 91 చేనేత సహకార సంఘాలపై రూ.18 కోట్ల మేరకు అప్పులున్నట్లు తేలింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో.. రుణ మాఫీకి రూ.58.10 కోట్లు అవసరమని చేనేత శాఖ ప్రతిపాదనలు పంపింది. కార్మికులు, సంఘాల వారీగా రుణ జాబితాను ఆర్థికశాఖకు అందజేసింది. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం లభిస్తే.. రుణమాఫీ ప్రక్రియను చేపట్టేందుకు చేనేత శాఖ సిద్ధంగా ఉంది. చేనేత రుణమాఫీ కార్యక్రమాన్ని కార్మికులతో భారీఎత్తున నిర్వహించాలని రేవంత్ సర్కారు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఆ కార్యక్రమంలోనే రేవంత్ రుణ మాఫీ నిధులను విడుదల చేస్తారని సమాచారం. తెలంగాణలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది చేనేత రంగంలో జీవనోపాధి పొందుతున్నారని.. అధికారులు చెబుతున్నారు. వస్త్రాల తయారీలో వస్తున్న అధునాతన సాంకేతిక మార్పుల కారణంగా.. చేనేత రంగంలో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో నూతన డిజైన్లు, వైవిధ్యతతో వస్త్రాల తయారీలో ముందుకెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్నకు చేయూత ద్వారా.. చేనేత కార్మికుడు పొదుపు చేసుకున్న డబ్బుకు రెండింతలు ప్రభుత్వం వాటాగా వారి అకౌంట్లో జమచేస్తోందని అధికారులు వివరిస్తున్నారు.

# ఇంకెన్నాళ్లు...

## బీజేపీకి కొత్త రథసారధి కోసం నిరీక్షణ

## యువమోర్చా, మహిళా మోర్చా నేతల్లో ఆందోళన

హైదరాబాద్, డిసెంబర్ 9 తెలంగాణ బీజేపీలో నేతల తీరు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి.. ఓ వైపు కేంద్రమంత్రిగా.. ఇంకోవైపు పార్టీ రథసారధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొన్నటి వరకూ కశ్మీర్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించి.. బిజీబిజీగా గడిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని పార్టీ నేతలపై ఆయన సరైన ఫోకస్ పెట్టడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయట. దీంతో? ఇటు క్యాడర్‌తో పాటు.. అటు.. లీడర్స్ కూడా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని లైట్ తీసుకొంటున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. అందుకే రాష్ట్ర నాయకత్వ నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు.. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు డుమ్మా కొడుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి నేతృత్వంలో కొన్ని కార్యక్రమాలు నిర్వహించినా.. అందులో పాల్గొనే వారి సంఖ్య తక్కువగా ఉండటం కమలనాథుల్లో ఆందోళన కలిగిస్తోందట. కేసీఆర్ పాలన వైఫల్యాలను ఎండగడుతూనే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల వైఫల్యాలపై పోరాటాలు చేస్తున్నా.. కిషన్ వెంట వచ్చేవారు నానాటికీ తక్కువ అవుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. హైడ్రా, మూసీ ప్రక్షాళనతోపాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత వంటి అంశాలపై కీలక సమావేశాల్లో పార్టీ నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు డుమ్మా కొడుతున్న తీరు.. కమలం పార్టీ చర్చనీయాంశంగా మారిందట. అధ్యక్షుడు కిషన్ రెడ్డికి మరో గౌరవం కూడా ఉందట. తప్పు చేసిన నేతలను ఆయన కనీసం మందలించే స్వభావి కాదనే పొగడ్తలూ ఉన్నాయి. కానీ.. గ్రౌండ్‌లెవల్‌లో మాత్రం.. చేసేవి చేస్తుంటారనే విమర్శలూ ఉన్నాయి. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలనే క్రమశిక్షణ కమిటీ నివేదికలనూ అందరి ముందు పక్కన పెట్టేస్తారట. కానీ.. చేసేవి తెలియకుండా చేసేస్తారనే టాక్ ఉంది. అలా అని.. పని చేసిన కార్యకర్తలను ప్రశంసించి వెన్నుతట్టి ప్రోత్సహించిన సందర్భాలు కూడా తక్కువేనని చర్చ.. కింది స్థాయి క్యాడర్‌లో ఉందట. తెలంగాణ బీజేపీ సారథిగా కిషన్ రెడ్డి.. నేతలను, క్యాడర్‌ను సర్దిచెప్పి పనిచేయించుకుని వదిలించుకుంటారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దూకుడుగా ముందుకు వెళ్తున్న యువమోర్చా, మహిళా మోర్చా నేతలను సైతం తన అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని సూచించినట్టుగా పార్టీలోనే చర్చ సాగుతోంది. దీంతో అధ్యక్షుడి తీరుపై కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారనే టాక్ నడుస్తోంది. ముఖ్యంగా కిషన్‌రెడ్డి వ్యవహారంలో యువనేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో పేరు తెచ్చుకోవాలంటూ వివిధ కార్యక్రమాలు, పార్టీ తరపున పోరాటం చేయాల్సిన సమయంలో తమను ఎదగనివ్వటం లేదనే కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. మొన్నటి వరకూ తెలంగాణలో బలంగా ఉన్న పార్టీ.. వీక్ కావడానికి ఇలాంటి నిర్ణయాలే కారణమనే వాదనలూ వినిపిస్తున్నాయి. దక్షిణాదిలో తెలంగాణపై కేంద్ర నాయకత్వం దృష్టి సారించినా.. జనంలోకి వెళ్లే అవకాశం రావటం లేదని కొందరు భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో పార్టీ క్యాడర్‌ను ఉత్సాహపరిచేందుకు ప్రధాని మోడీ కూడా రంగంలోకి దిగారు. తెలంగాణలోని కీలక నేతలతో సమావేశమై.. దిశానిర్దేశం చేశారు. ఇక్కడ వరకూ బాగానే ఉన్నా.. టీబీజేపీ చీఫ్ సరైన గౌడైన్స్ ఇవ్వటం లేదని కొందరు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారట. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని.. క్యాడర్‌లో జోష్ ఉన్నా, అందుకు రాష్ట్ర నాయకత్వ తీరు నిరుత్సాహ పరుస్తోందని కొందరు ఆరోపిస్తున్నారట. గతంలో బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి ఉన్న ఫలంగా తప్పించి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించడంపైనా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అందులో భాగంగానే రాష్ట్ర బీజేపీకి కొత్త బాస్ రాబోతున్న తరుణంలో.. కిషన్‌రెడ్డిని, ఆయన లీడర్ షిప్‌ను పార్టీ నేతలతో పాటు, క్యాడర్ కూడా లైట్ తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. మరికొన్ని రోజుల్లో రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి రానున్నారు. ఇప్పటికే సంస్థాగత ఎన్నికల ప్రక్రియా మొదలైంది. వచ్చే నెలాఖరు లేదా కొత్త సంవత్సరం మొదటి వారానికి కొత్త అధ్యక్షుడు ఎవరనే స్పష్టత రానుంది. అతికొద్ది సమయంలో కిషన్ రెడ్డి నేతల పట్ల కఠినంగా వ్యవహరించి.. పార్టీని గాడిలో పెడతారా.. క్రమశిక్షణ కమిటీ సిఫార్సులను అమలు చేస్తారా..? పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చి తన మార్క్ చూపించుకుంటారా లేదా అనే అంశం ఉత్కంఠగా మారింది. లేకుంటే మౌనంగానే ఉండి.. కొత్త అధ్యక్షుడికి మరింత బాధ్యతలు అప్పగిస్తారా అనేది రాష్ట్రరాజకీయల్లో ఆసక్తిగా మారింది. తెలంగాణ పరివార్ క్యాడర్ అంతా.. త్వరలోనే వచ్చే కొత్తసారథిపైనే ఆశలు పెంచుకుంటుందట. పార్టీని ఉరకలు పెట్టించే సారథి కోసం బీజేపీ హైకమాండ్ అన్వేషణ కొనసాగిస్తోందట. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నికకు సందిగ్ధతకు తెర దించుతూ.. కొత్త కమలఅధిపతిని ప్రకటించే ఛాన్స్ ఉందనే చర్చ సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని భావిస్తున్న పరివార్ పార్టీ లక్ష్యాలు.. ఏ మేరకు నెరవేరతాయో చూడాలి. దీంతో పాటు కొత్త బాధ్యతలు తీసుకునే వ్యక్తికి ఇద్దరు కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, క్యాడర్.. ఏ మేరకు సహకరిస్తారో చూడాలి.

# జగిత్యాలలో కల్తీ పాల కలకలం

కరీంనగర్, డిసెంబర్ 9,జగిత్యాల జిల్లాలో కల్తీ ఆహార పదార్థాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల ఓ హోటల్ లో ఇడ్లీ లో జెర్రిరాగ తాజాగా కల్తీ పాలు వెలుగులోకి వచ్చింది. జగిత్యాల బృందావనం కాలనీలో కర్బూజ లావణ్య కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలు కావడంతో ఏ డాక్టర్ వద్దకు వెళ్ళిన నయం కాలేదు. వాడే పాల వల్ల అలా అవుతుందని అనుమానించారు.అందుకు అనుగుణంగా పాలు డెటాల్ వాసన రావడంతోపాటు పాల అడుగుబాగంలో పిండిలా ఉండడంతో పాలు పోసే మేడిపల్లి మండలం వెంకట్రావుపేట్ కు చెందిన మైదం మల్లయ్య ను నిలదీశారు. పాలు పగిలిపోకుండా ఉండేందుకు బేగింగ్ సోడా కలిపానని స్పష్టం చేశాడు. వెంటనే స్థానికులు ఆయన పోసే పాలను టెస్ట్ చేయడంతో పది శాతం పాలు కూడా లేవని తేలింది. మల్లయ్యను పట్టుకుని పోలీసులకు అప్పగించగా పాలను మున్సిపల్ అధికారులు సీజ్ చేసి ఫుడ్ సేఫ్టీ అధికారులకు పిర్యాదు చేశారుస్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తనిఖీలు చేపట్టారు. వెంకట్రావు మల్లయ్య స్వగ్రామం వెంకట్రావుపేటకు వెళ్లి ఆయన పాలు సేకరించే వారిని విచారించి పాలల్లో కలిపే పదార్థాలను పరిశీలించారు. ఇంటి వద్ద ఎలాంటి ఆనవాళ్లు లభించలేకపోయినప్పటికీ పాలు తీసుకొచ్చేటప్పుడు పాలు పగిలిపోకుండా ఉండేందుకు బేకింగ్ సోడా కలుపుతున్నట్టు విచారణలో తేలిందని అనూష తెలిపారు.పాల శాంపిల్ సేకరించి ల్యాబ్ పంపించి మల్లయ్య పై కేసు నమోదు చేశామని స్పష్టం చేశారు. మల్లయ్య తో పాటు ఆ గ్రామం నుంచి పాలు సేకరించి పట్టణానికి తీసుకువచ్చే పలువురి పాలను కూడా పరీక్షించామని అందులో ఎలాంటి కల్తి అవశేషాలు లేవని స్పష్టం చేశారు.ప్రస్తుతం పాలల్లో బేకింగ్ సోడా కలిపినట్లు వెలుగులోకి వచ్చిన మల్లయ్య ఉదాంతాన్ని పరిశీలిస్తే పాల కంటే నీళ్లే అమ్ముతున్నట్లు వెలుగులోకి వచ్చింది. మల్లయ్యకు రెండు బర్రెలు ఉండగా అవి ఇచ్చే పాలతో పాటు గ్రామంలో పలువురి వద్ద పది లీటర్ల వరకు పాలు సేకరించి 40 లీటర్ల పాలు తయారుచేసి జగిత్యాల పట్టణంలో విక్రయిస్తాడు. ఆ పాలల్లో అసలు పాలకంటే నీళ్లు ఎక్కువ ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. మల్లయ్య సైతం నిర్భయంగా తన తప్పును ఒప్పుకున్నాడు.తనకున్న రెండు గేదలు ఇచ్చే పాలతో పాటు పది లీటర్ల వరకు ప్యాకెట్ పాలు ఇతరుల నుండి సేకరించిన పాలు కలిపి మొత్తం 40 లీటర్ల వరకు తయారు చేసి జగిత్యాలలో అమ్ముతున్నట్టు తెలిపారు. బేకింగ్ సోడా నీళ్లు తప్ప కల్తీ ఏమి లేదని మల్లయ్య అమాయకంగా తన పని తనాన్ని చెప్పుకొచ్చారు.అధికారుల నిర్లక్ష్యం వల్లే కలిపి దందా సాగుతుందని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే హడావిడి చేసే అధికారులు ఆ తర్వాత పట్టించుకోకపోవడం వల్లే కల్తీ రాయుళ్ళు రెచ్చిపోతున్నారని జనం ఆరోపిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకునేలా వ్యవహరించే అధికారులు అనునిత్యం తనిఖీలు నిర్వహిస్తే కల్తీ జరగదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని కల్తీలపై తనిఖీలతో కొరఢా ఝుళిపించాలని జనం కోరుతున్నారు.

# బీఆర్ఎస్ లో ఏం జరుగుతోంది

మెదక్, డిసెంబర్ 9, మొన్నటివరకు ఆ నియోజకవర్గం గులాబీ పార్టీలో అంతా ఆయనే చూసుకున్నారు. ఇప్పుడు ఆయన్ని కాదని కొత్త ముఖాన్ని తెరపైకి తెచ్చారు. దాంతో ఆ నియోజకవర్గంలో ఒక్కసారిగా గ్రూపు రాజకీయాలకు తెరలేచింది. మొన్నటివరకు సైలెంట్ గా ఉన్నవారు ఇప్పుడు వైలెంట్‌గా మారి సీనియర్ నేతను టార్గెట్ చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం. 2014లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పట్లోళ్ల కిష్టారెడ్డి ఆకస్మిక మరణం తర్వాత 2016లో ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. దాంతో మొదటిసారి నారాయణఖేడ్ లో బీఆర్ఎస్ జెండా ఎగిరింది. ఆ తర్వాత 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ రెండోసారి బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండటం ఎమ్మెల్యే కూడా అదే పార్టీ కావడంతో నారాయణఖేడ్ నియోజకవర్గంలో అభివృద్ధి బాగానే జరిగింది.అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలకి వచ్చేసరికి ఎమ్మెల్యేపై స్థానికంగా వ్యతిరేకత పెరిగింది. సొంత పార్టీ నేతలు, కార్యకర్తల నుంచే అసమ్మతి పెరగడంతో అధిష్టానం నష్టనివారణ చర్యలు చేపట్టింది. అయినా కూడా కారు పార్టీ పరాజయం పాలైంది. కాంగ్రెస్ పార్టీ నుంచి దివంగత ఎమ్మెల్యే కిష్టారెడ్డి కుమారుడు పటోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులను పట్టించుకోకపోవడమే కారణమన్న ప్రచారం అప్పట్లో జరిగింది. బీఆర్ఎస్ నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భూపాల్ రెడ్డిపై కోపంతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొంతమంది భూపాల్‌రెడ్డిపై వ్యతిరేకత ఉన్నా పార్టీనే నమ్ముకుని సైలెంట్ గా ఉండిపోయారు. అయితే పార్టీలో మాజీ ఎమ్మెల్యేపై ఉన్న అసంతృప్తి ఇప్పటివరకు ఎక్కడ బయటపడలేదు.కానీ ఒక్కసారిగా ఇప్పుడు పార్టీలో ఉన్న అసమ్మతి తెరపైకి వచ్చింది. రైతు భరోసాపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అన్ని మండల కేంద్రాల్లో నిరసనలకు పిలుపునిచ్చింది. నారాయణఖేడ్ లో బీఆర్ఎస్ ఆందోళన చేయగా ఒకటే పార్టీ జెండా వేసుకుని రెండు గ్రూపులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే వర్గం ధర్నా చేసి వెళ్లిపోయాక.. మరో వర్గం బీఆర్ఎస్ కండువాలు వేసుకుని ధర్నా చేసి మాజీ ఎమ్మెల్యే వర్గానికి షాక్ ఇచ్చింది.మాజీ ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా ఉన్న వాళ్లు ఆ ధర్నా చేశారట. ఈ ధర్నాని పార్టీతో సంబంధం లేని మచ్చేందర్ అనే ఓ నాయకుడు చేయించారన్న ప్రచారం జరుగుతుంది. భూపాల్ రెడ్డి పక్కకు పెట్టిన వారితో గ్యాంగ్ ఏర్పాటు చేసుకుని తాను కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు మచ్చేందర్ ప్రచారం చేసుకుంటున్నారు. దానిపై మాజీ ఎమ్మెల్యే వర్గం మాత్రం పార్టీలో ఫేడ్ అవుట్ అయిన వాళ్లు, జనాదరణ లేని కొందరు ఇలా పార్టీని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని అంటుంది. ఏది ఏమైనా ఒక్కసారిగా బీఆర్ఎస్ రెండు వర్గాలుగా విడిపోవడంతో పార్టీకి నష్టం జరిగే అవకాశముందని క్యాడర్ కలవరం చెందుతోంది.

# కనిపించని...నామా నాగేశ్వరరావు...

## ఖేల్ ఖతం.. దుకాణం బంద్.

ఖమ్మం, డిసెంబర్ 9, ఆ జిల్లాను చూస్తుంటే.. ప్రతిపక్షనేతలు అస్త్ర సన్యాసం చేశారా అన్నట్లుగా పరిస్థితి మారిందట. గత ప్రభుత్వం హయాంలో ఓ వెలుగు వెలిగిన నేతలంతా.. ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లో వెళ్లిపోవటంతో.. పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారట. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో కారు పార్టీ నేతలు మౌనం.. దేనికి సంకేతమేనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ మాట ఃఖీూ నేతలకు అచ్చుగుద్దినట్లు సరిపోతుందంటే అతిశయోక్తి కాదేమో. గులాబీ అధినేత కేసీఆర్ సహా చాలా మంది నేతలూ ఎన్నికల ఫలితాలు తర్వాత జనంలోకి రావటం లేదట. చాలాకాలంగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితం కాగా.. ఇతరకీలక నేతలూ.. నియోజకవర్గాల్లో ఉండని పరిస్థితి నెలకొంది. నమ్ముకున్న నేతలు తమను దూరం పెడుతున్నారంటూ గులాబీ శ్రేణులు, కార్యకర్తలూ ఆందోళనలో ఉన్నట్లు టాక్ నడుస్తోంది.ఒకరిద్దరు ఃఖీూ మాజీలు.. అప్పుడప్పుడు నియోజకవర్గాలకు వస్తున్నా.. తూతూమంత్రంగా వచ్చి వెళ్లిపోతున్నారనే వాదనలు ఉన్నాయి. ఆ విషయాన్ని సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరిస్థితి అయితే మరీ దారుణం అంటున్నారు రాజకీయ నిపుణులు. పదేళ్లపాటు అధికారంలో ఉండగా ఓ వెలుగు వెలిగిన ప్రజాప్రతినిధులు.. అధికారం చేజారాక.. జిల్లా వైపు కనీసం చూడటం లేదని టాక్ నడుస్తోంది. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు అయితే.. అసలు సొంత నియోజకవర్గంలో తిరిగిన సందర్భాలు లేవనేది స్థానికులు వాదనగా తెలుస్తోంది. తాము గెలిపించి ఆయన్ను పార్లమెంటుకు పంపించామని.. గెలుపు ఓటములు సహజం అని తెలిసినా.. నామా నాగేశ్వరరావు తమకు అందుబాటులో లేరంటూ కొందరు గులాబీబాస్‌కు కంప్లైంట్ చేసే పరిస్థితి వచ్చిందట.నామా నాగేశ్వరరావు పదవిలో ఉన్నా? లేకున్నా జిల్లాలో కనిపించేది తక్కువేనని ఖమ్మం వాసులే చర్చించుకుంటున్నారట. పార్టీ సముచిత స్థానం కల్పించినా.. జిల్లా ప్రజలను సమస్యలు పక్కన పెట్టి.. సొంత ప్రయోజనాలే లక్ష్యంగా ఆయన పనిచేస్తుంటారని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసి.. ఆరు నెలలు కావొస్తున్నా.. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో నామా పర్యటించిన దాఖలాలు లేవట. ఎప్పుడో ఒకసారి కొత్తగూడెం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు తప్ప.. తమను పట్టించుకోవటం లేదనేది ఓటర్ల మాటగా తెలుస్తోంది. విపక్షంలో ఉన్నా.. తమ సమస్యలపై వినిపించాల్సిన వ్యక్తి.. కనీసం కంటికి కనిపించటం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయిఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లోని సమస్యలపై నాడు గళమెత్తిన నేత.. ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారన్నది కార్యకర్తల ప్రశ్నగా తెలుస్తోంది. కనీసం పార్టీ కార్యక్రమాలకు హాజరుకాలేనంత బిజీగా మారిపోయారా లేక మొహం చెల్లక సొంత ఇలాఖాలో ఉండలేకపోతున్నారా అనే చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోవటంతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై దృష్టి సారించింది. దీంతో నామా తనకు అవినీతి మరక అంటుకుంటుందనే భయంతోనే జిల్లాలో అడుగుపెట్టడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎలాంటి తప్పు చేయనప్పుడు ఆయన ఎందుకు భయపడుతున్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ కేసు తనపై నమోదవుతుందనే భావనలోనే నామా తమకు దూరం అయ్యారని సొంత పార్టీలోని కొందరు చర్చించుకుంటున్నారట.మరోవైపు.. నామా నాగేశ్వరరావు కూడా పార్టీ మారతారనే వార్తలూ గుప్పుమంటున్నాయి. దీనికోసం అనుచరులతో మాజీ ఎంపీ చర్చలు జరిపినట్లు సమాచారం. మూడుసార్లు ఎంపీగా గెలిపొందినా.. నామా నాగేశ్వరరావు సొంత క్యాడర్‌ను కానీ.. అనుచరగణాన్ని గానీ సమకూర్చుకోలేకపోయారనే అపవాదు మూటగట్టుకున్నారు. అధికారం ఉన్నప్పుడే అడపాదడపా పర్యటనలు మినహా చేసిన అభివృద్ధి లేదనేది మరికొందరి మాటగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. గతంలో ఎమ్మెల్యేలకు తెలియకుండా నియోజకవర్గాల్లో తిరగవద్దని మాజీ సీఎం కేసీఆర్.. ఆనాడు ఆదేశించారట. కాబట్టి దీనికి లోబడే నామా ప్రవర్తిస్తున్నారనే వాదనలూ తెరపైకి వస్తున్నాయి.అంతకుముందు టీడీపీలో ఉన్న సమయంలో కానీ.. తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరినప్పుడు కానీ.. నామాకు.. నా అనే వాళ్లు లేరనేది కార్యకర్తల్లో సాగుతున్న చర్చ. తనకంటూ ప్రత్యేక సైన్యాన్ని సమకూర్చుకోవటంలో ఆయన విఫలం అయ్యారనే పొలిటికల్ వర్గాల్లోనూ టాక్ నడుస్తోంది. ఈ ఘటనలు పరిశీలిస్తే.. నామా సొంత జిల్లాలో పర్యటిస్తే పట్టుమని పదిమంది కూడా రారని కాంగ్రెస్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లు అవుతోందని పొలిటికల్ వర్గాల్లో టాక్.గత ఎన్నికల్లో గులాబీపార్టీ జిల్లాలో భారీగా ఓటమి చెందడానికి నామా నాగేశ్వరరావు ఒంటెద్దు పోకడలు కూడా కారణమనే వార్తలు గుప్పుమంటున్నాయి. అధికారంలో ఉండగా.. తమను పట్టించుకోని మాజీఎంపీకి వ్యతిరేకంగా.. ఓ వర్గం నేతలు పనిచేశారనే వాదనలూ ఉన్నాయి. కారు పార్టీ జెండాను కష్టపడి మోసిన తమకు.. నామా ఎప్పుడూ సహకరించలేదనే కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. జనంలోంచి వస్తున్న వార్తలతో మాజీ ఎంపీ మరింత సతమతం అవుతున్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో సామాజిక, ఆర్థికబలాన్ని ముందుకు తెస్తూ.. వాటినే ఆయన నమ్ముకున్నారు తప్ప.. ప్రత్యేక బలం లేదనేది కాంగ్రెస్ ఆరోపణ. మరోవైపు.. జిల్లాలోని గులాబీ నేతల మధ్య ఉన్న గ్రూపు రాజకీయాలు నామాకు కలిసిరావటం లేదనే వార్తలు చక్కెర్లు కొడుతున్నాయి.గతంలో ఎంపీగా గెలిచినా ఓ మాజీమంత్రి అనుమతి లేకుండా నామా పర్యటనలు చేసిన దాఖలాలు లేవనేది ఇతరపార్టీల ఆరోపణగా తెలుస్తోంది. అప్పట్లోనే నామా నాగేశ్వరరావు.. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారని.. గులాబీ బాస్ కూడా ఆ విషయంలో ఏమీ చేయలేదనే వాదనలు ఉన్నాయి. మాజీమంత్రి పువ్వాడ అజయ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు మధ్య ఉన్న విభేదాలే.. నామా ఓటమికి కారణమనే వాదనలూ ఉన్నాయి. దీనివల్లే ఆనాడు కేసీఆర్.. నామాకు కొన్ని షరతులు విధించినట్లు తెలుస్తోంది. త్వరలో స్థానిక సంస్థలు జరగనున్న నేపథ్యంలో యాక్టివ్ కావాల్సిన గులాబీనేతలంతా ఇంకా సైలెంట్‌లో ఉండటంతో తమ భవిష్యత్ ఏంటనే యోచనలో కారుపార్టీ శ్రేణులు ఉన్నాయట. ఇకనైనా మాజీలంతా ఏకతాటిపైకి వచ్చి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని.. లేకుండా వచ్చే ఎన్నికల్లో మరిన్ని చిక్కులు తప్పవని రాజకీయ వర్గాలూ హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది.పదేళ్లుగా తమకున్న అధికారాన్ని అడ్డం పెట్టుకుని కొందరు నేతలు జిల్లాలో అరాచకాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. వారంతా యదేచ్ఛగా భూమాఫియా, కుంభకోణాలకు పాల్పడిన విషయాలను జనంలోకి తీసుకెళ్లటంతో కాంగ్రెస్ సక్సెస్ అయ్యింది. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్.. తమపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియకే చాలామందీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారనే పుకార్లు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే నామా నాగేశ్వరరావు కనిపించటం లేదనేది ఇతర పార్టీల నేతలు ఆరోపణగా తెలుస్తోంది. ఇదే కంటిన్యూ అయితే.. జిల్లాలో పార్టీ పరిస్థితి.. ఖేల్ ఖతం..దుకాణం బంద్ అన్నట్లుగా ఉంటుందనే వాదనలు తెరపైకి వస్తున్నాయి.

# మంత్రుల పనితీరుపై నివేదికలు

హైదరాబాద్, డిసెంబర్ 9,ఏడాది పాలన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇక నుంచి ప్రతి అంశంపై పట్టు సాధించే యోచనలో ఉన్నారు. అటు అధికారులు..ఇటు క్యాబినెట్ సహచరుల పనితీరు మీద ఇప్పటికే ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తెప్పించుకున్న సీఎం మార్పులు, చేర్పులు చేయాలని భావిస్తున్నారట. తన దూకుడుకు తగ్గట్లుగా పనిచేయని అధికారుల తీరుపై ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేశారట.త్వరలోనే కొందరు ఉన్నతస్థాయి అధికారుల బదిలీలు కూడా ఉంటాయని అంటున్నారు. అంతేకాదు ఏడాది పాలనలో అమాత్యుల పనితీరు ఎలా ఉందని కూడా రేవంత్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. పలువురు మంత్రుల పనితీరుపై ప్రజల్లో నెగెటివ్ టాక్ ఉందని సీఎం దృష్టికి వచ్చిందంటున్నారు. ఒకరిద్దరు మంత్రుల అవినీతి ఆరోపణల వ్యవహారం ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లిందట.ఆయా శాఖల్లో మంత్రులు సాధించిన విజయాలు, ఫెయిల్యూర్స్‌పై ముఖ్యమంత్రి కార్యాలయం రిపోర్ట్ తయారు చేసిందని సచివాలయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొందరు మంత్రుల పనితీరుపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. పలువురు మినిస్టర్ల అవినీతి భాగోతంపై సీరియస్‌గా ఉన్న ముఖ్యమంత్రి..మంత్రివర్గ విస్తరణలో వారి శాఖలను మార్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఇద్దరు ముగ్గురు మంత్రులు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఇంటెలిజెన్స్ అధికారులు సీఎంకు రిపోర్టు ఇచ్చారట.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి టేబుల్ మీద ఉన్న ఐబీ నివేదికలో మంత్రుల అక్రమాలు, అవినీతికి సంబంధించిన వివరాలు ఉన్నట్లు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే ఆయా మంత్రులపై ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై రేవంత్ సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమాలకు పాల్పడుతూ..అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న మంత్రుల అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి సిద్దమవుతున్నారని టాక్.త్వరలో మంత్రివర్గ విస్తరణ జరగనుంది. ఆరు బెర్తులను భర్తీ చేయబోతున్నారు. అదే సమయంలో పనితీరు సరిగా లేని మంత్రుల శాఖలను మార్చే అవకాశం ఉందంటున్నారు. కొందరిని అయితే తప్పించే అవకాశం కూడా లేకపోలేదన్న చర్చ జరుగుతోంది. దీంతో ఏ మంత్రి శాఖ మారబోతుంది..కరప్షన్ అలిగేషన్స్ ఎదుర్కొంటున్న అమాత్యులు ఎవరనే దానిపై సెక్రటేరియట్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కొందరు మంత్రుల మీద వచ్చిన నెగెటివ్ ఫీడ్ బ్యాక్‌ను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లబోతున్నారట సీఎం రేవంత్. ఇవాళ్టితో ప్రజావిజయోత్సవాలు ముగియడంతో తర్వాత సెక్రటేరియట్‌లో పూర్తిస్థాయి ప్రక్షాళనకు రెడీ అవుతున్నారట సీఎం. అధికార యంత్రాంగాన్ని తన గ్రిప్‌లోకి తెచ్చుకుని పాలనను పరుగులు పెట్టించాలని ఫిక్స్ అయ్యారట. అందులో భాగంగా మంత్రుల పనితీరు, వాళ్ల మీద వస్తున్న ఆరోపణలపై ఓ కన్నేసి పెట్టారని అంటున్నారు.అయితే పబ్లిక్ నుంచి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిన మంత్రులు, కరప్షన్ అలిగేషన్స్ ఉన్న మినిస్టర్ల విషయంలో ఎలాంటి స్టెప్ తీసుకోవాలనే దానిపై సన్నిహితులతో చర్చిస్తున్నారట సీఎం. ప్రజా విజయోత్సవాలు ముగిశాక.. హైకమాండ్ పెద్దల దృష్టికి తీసుకెళ్లి మార్పులు, చేర్పులకు శ్రీకారం చుడుతారని అంటున్నారు. ఏ మంత్రి శాఖ మారబోతుందో..అధిష్టానం ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి.

# గ్రూప్ 2 పరీక్షకు అంతా సిద్ధం

హైదరాబాద్, డిసెంబర్ 9, తెలంగాణ గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం చేస్తుంది. ఈ నెల 15, 16 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు టీజీపీఎస్సీ ప్రకటన విడుదల చేసింది. గ్రూప్-2 హాల్ టికెట్లను టీజీపీఎస్సీ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతామని ప్రకటించింది. అభ్యర్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ నెల 15, 16 తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లతో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఉదయం సెషన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను 8.30 నుంచి 9.30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను 1.30 నుంచి 2.30 గంటల వరకు మాత్రమే అనుమతించనున్నారు. ఈ సమయం దాటిపోయిన తర్వాత వచ్చిన వారికి పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని టీజీపీఎస్సీ ప్రకటించింది.టీజీపీఎస్సీ గ్రూప్-2లో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది. ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు. డిసెంబర్ 9వ తేదీ నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. హాల్టికెట్లు డౌన్లోడ్ సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించాలని టీజీపీఎస్సీ తెలిపింది. లేదా ఊవశ్రీజూటవబఎఏబిబజూబఞ.ణనీల.తిని ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని పేర్కొంది.

# జాతీయ రహదారిపై లారీ, వ్యాను ఢీ క్లీనర్ సజీవ దహనం

నెల్లూరు జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ఇసుక లారీ ని వెనుక నుంచి వ్యాన్ ఢీకొట్టిన సంఘటనలు మంటలు చెలరేగాయి. వ్యాను ముందు భాగంలో చిక్కుకున్న వ్యాన్ క్లీనర్ మంటల్లో చిక్కుకొని సజీవ దహనమయ్యాడు. హైవేపై భోగాపురం సమీపంలో నారు పేట పెట్రోల్ బంకు వద్ద సోమవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. శ్రీకాకుళం వైపు నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న వ్యాన్ వెళ్తోంది. నారు పేట వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న ఇసుక లారీ ని ఢీ కొట్టింది. దీంతో వ్యాన్లో ఒకసారిగా మంటలు చెలరేగాయి. ఢీకొట్టిన సమయంలో వ్యాన్లో చిక్కుకున్న క్లీనర్ బయటికి రాలేకపోవడంతో సజీవ దహనం అయ్యాడు. సిఐ ప్రభాకర్, ఎస్సై లు పాపారావు, సూర్య కుమారి, హైవే సిబ్బంది చేరుకొని జాతీయ రహదారిపై వెళ్తున్న మిగతా వాహనాలకు మనుషులు తగలకుండా చర్యలు తీసుకున్నారు. గాయపడిన వ్యాన్ డ్రైవర్ ను ఆసుపత్రికి తరలించారు. గంటన్నర ఆలస్యంగా చేరుకున్న ఫైర్ ఇంజన్ ప్రమాదం జరిగిన విషయాన్ని వెంటనే పోలీసులతో పాటు స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇచ్చారు. హైవేపై ఉన్న విశాఖ జిల్లా చిట్టవలస అగ్నిమాపక కేంద్రానికి అటు విజయనగరం అగ్నిమాపక కేంద్రానికి తెలియజేశారు. 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిట్టవలస నుంచి కానీ 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయనగరం నుంచి గాని ఫైర్ ఇంజన్లు చేరుకోలేదు. చివరకు విజయనగరం నుంచి గంటన్నర ఆలస్యంగా ఫైర్ ఇంజన్ చేరుకుంది. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

# మరో వివాదంలో కొండా సురేఖ



వరంగల్, డిసెంబర్ 9, మరో వివాదంలో మంత్రి కొండా సురేఖ.. ఈ సారి ఏం చేశారో తెలుసా?తెలంగాణ దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖను వివాదాలు వెంటాడుతున్నాయి. ఆమె కావాలని చేస్తున్నారా.. లేక అనుకోకుండా వస్తున్నాయా తెలియదు కానీ, ఏదో ఒక వివాదం ఆమెను చుట్టుకుంటోంది.తెలంగాణ దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ. రేవంత్‌రెడ్డి క క్యాబినెట్‌లో మహిళా మంత్రి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులురాలు. కానీ, ఏడాది పాలనలోనే ఆమె మరోసారి మూడుసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. మొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేసి అందులోకి అక్కినేని కుటుంబాన్ని లాగారు. ఇప్పటికీ ఆ కేసు కొనసాగుతోంది. తర్వాత ఇంట్లో బీరు పార్టీ అంటూ ఆమె స్వయంగా తన స్నేహితురాలుకు చెప్పడం, ఆ వీడియో వైరల్ కావడం సంచలనంగా మారింది. తాజాగా వేములవాడ రాజన్న కోడెల వివాదం సదరు మంత్రిని చుట్టుకుంది.వేములవాడ రాజన్న క్షేత్రాన్ని దక్షిణ కాశీగా భావిస్తారు. ఇక్కడ కోడెను కట్టే సంప్రదాయం ఉంది. వేలాది కోడెలు రాజన్న ఆలయం ఆధీనంలో ఉంటాయి. అయితే ఇటీవల రాజన్న కోడెలు వరంగల్ జిల్లా గీసుకొంలో ప్రత్యక్షమయ్యాయి. కోడెల పంపిణీలో ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఇస్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో కోడెలు పక్కదిరి పడుతున్నట్లు ప్రచారం జరగుతోంది. దీంతో భజరంగ్‌దళ్ నేతలు ఆందోళన చేపట్టారు. మంత్రి సిఫారసుతోనే ఆగస్టు 12న 49 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయాధికారులు అప్పగించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించారని ప్రచారం జరుగుతోంది. రైతుకు కేవలం రెండు లేదా మూడు కోడెలు ఇవ్వాలి. కానీ, మంత్రి చెప్పారని ఒక్కరికే 49 కోడెలు అప్పగించడం ఇప్పుడు వివాదాస్పదమైంది.ఇదిలా ఉంటే రాంబాబు అనే వ్యక్తి మాత్రం తాను టెండర్ ద్వారా 49 కోడెలు క కొనుగోలు చేసినట్లు పోలీసులకు తెలిపాడు. కోడెల పక్కదారి విషయమై మంత్రి అనుచరుడైన రాంబాబుపై గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పశువుల వ్యాపారిగా ఉన్న మంత్రి అనుచరుడికి రాజన్న కోడెలు అప్పగించడంపై భక్తులు కూడా మండిపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒకే వ్యక్తికి కోడెలు ఇవ్వడం వెనుక మంత్రి ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉంటే.. మంత్రి కొండా సురేఖ సిఫారసు చేసినట్లు చెబుతున్న లేఖ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై భక్తులు ఆంగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వేములవాడకు కుటుంబంతో వచ్చిన కొండా సురేఖ.. దర్శనం కారణంగా స్వామివారికి మహానైవేద్యం ఆలస్యం అయింది. దీనిపైనా భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా కోడెలను పక్కదారి పట్టించడంపై మండిపడుతున్నారు.

# అవకాశలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలి

## -స్త్రీవాద నాయకులు జ్యోతి,సుమాదేవి



ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా డిసెంబర్ 9:అవకాశాలు వాటంతట అవి రావని,వచ్చిన అవకాశలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలని,అపుడే దానికి సార్ధకత వస్తుందని ప్రముఖ స్త్రీవాద నాయకులు జ్యోతి, సుమాదేవి అభిప్రాయ పడ్డారు.తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సంఘం,ఏకశిలా కరోకే క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన 12 వ సాహిత్య సంగీత సమ్మేళన కార్యక్రమం హనుమకొండలోని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ జగదీష్ బాబు హాస్పిటల్ సెమినార్ హల్ లో జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ సాహిత్య, సంగీత సమ్మేళనం ఎంతో మంది నూతన గాయనీ గాయకులకు,కవులకు వేదికగా నిలుస్తుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్బంగా కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. శ్రవణానంద, నయనానంద భరితంగా జరిగిన కార్యక్రమంలో 15 మంది కవులు,15 మంది గాయనీ గాయకులు పాల్గొని వారి వారి కవిత్రయంతో, పాటలతో అలరించారు. అంతర్గతంగ నిర్వహించిన పోటీల్లో గెలిచిన గాయకులకు,కళాకారులకు,ప్రముఖులకు పర్యావరణ హితంగా ఉండాలని జూట్ బ్యాగులను బహుమతులు గా ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సంస్థల వ్యవ స్థాపకులు సిరాజుద్దీన్,రాజకుమార్,విజయ్ కుమార్, రవికుమార్, రేవతి, సుధారాణి, గాయకులు,కవులు, లక్ష్మీనారాయణ, శ్రీమన్నారాయణ, రవి, కిషన్, చంద్ర ప్రభాకర్, రామేశ్వర చారి, సుధాకర్, శ్రీలత, స్వప్న, శిరీష, విజయ నిర్మల, రెహమాన్, ప్రియాంక, స్వరూప, శిల్ప, వకుళ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా




## ఆసక్తికరంగా 'విడుదల 2' ట్రైలర్



విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన చిత్రం 'విడుదల1'. ఈ చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా విజరుసేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లోనే 'విడుదల2' తెరకెక్కింది. ఈనెల 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్ర తెలుగు హక్కులను శ్రీ వేదాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు దక్కించుకున్నారు. ఆదివారం చెన్నైలో ఈ చిత్ర తెలుగు ట్రైలర్‌ను కథానాయకుడు విజరు సేతుపతి విడుదల చేశారు. పెరుమాళ్‌గా విజరుసేతుపతి పోరాట వీరుడిగా ఎలా మారాడు అనేది ఎంతో ఆసక్తికరంగా ఈ చిత్రంలో వెట్రీమారన్ ప్రజెంట్ చేశాడు. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ,'తెలుగునాట విజరు సేతుపతికి ఉన్న అభిమాన గణం ఎంతో బలంగా ఉంది. ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఎంతో పవర్‌ఫుల్‌గా ఉంటుంది. ఎమోషన్స్, యాక్షన్ అన్ని వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. ఇళయరాజా సంగీతం ప్రధాన ఆకర్షణ. 'పుష్ప-2ః ఎంతటి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుందో తెలిసిందే. ఆ కోవలోనే ఈ సినిమా కూడా అఖండ విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

## రాబిన్‌హుడ్ కేతిక.. గ్లామర్‌తో కిక్కిచ్చేలా..




ఇక ప్రమోషన్ లో భాగంగా విడుదల చేసిన తాజా పోస్టర్ లో కేతిక శర్మ అందం అభిమానుల హృదయాలను దొచేసింది. గ్లామరస్ బ్యూటీగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న హీరోయిన్స్ లలో కేతిక శర్మ పేరు కూడా టాప్ లిస్టులో ఉంటుంది. ఈ బ్యూటీ చేసిన సినిమాల కంటే కూడా తన గ్లామర్ తో సోషల్ మీడియాలో ఎక్కువగా ఫ్యాన్ ఫాలోవర్స్ ను సంపాదించుకుంది. సోషల్ మీడియాలో అమ్మడు ఎలాంటి స్టిల్ ఇచ్చిన కూడా ఇట్టే వైరల్ అయిపోతూ ఉంటాయి. ఇక ఆమె అందానికి తగ్గట్టుగా పర్ఫెక్ట్ రోల్స్ పడితే మాత్రం మంచి పొజిషన్ లో ఉంటుంది అని నిత్యం ఫ్యాన్స్ కామెంట్ చేస్తూ ఉంటారు. ఇక కేతిక స్పెషల్ సాంగ్స్ లో కనిపిస్తే చూడాలి అని మరికొందరు ఫ్యాన్స్ కోరుకుంటూ ఉన్నారు. ఇక వారి కోరికకు తగ్గట్లే ఇప్పుడు అమ్మడు ప్రత్యేకమైన సాంగ్ లో తన గ్లామర్ తో ఎట్రాక్ట్ చేయబోతోంది. మంచు మనోజ్ కడుపు, వెన్నెముకలో గాయాలు... విష్ణు కీలక నిర్ణయం!! నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'రాబిన్‌హుడ్' సినిమా త్వరలోనే రిలీజ్ కాబోతోంది. ఇక ప్రమోషన్ లో భాగంగా విడుదల చేసిన తాజా పోస్టర్ లో కేతిక శర్మ అందం అభిమానుల హృదయాలను దొచేసింది. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా, క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదలకు సిద్ధమవుతోంది. స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన ఈ పోస్టర్ లో కేతిక శర్మ జాస్మిన్ బ్లౌజ్ ధరించి కనిపించింది.

## ఎమోషనల్ గర్ల్ ఫ్రెండ్



వరుస హిట్ సినిమాలతో దూసుకుపోతున్న నేషనల్ క్రష్ ఇప్పుడు 'ది గర్ల్ ఫ్రెండ్' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో రాబోతుంది. ప్యాన్ ఇండియా రేంజ్ లో వరుస బాక్సాఫీస్ సక్సెస్ లతో దూసుకుపోతున్న రష్మిక మందన్న కేవలం బిగ్ బడ్జెట్ సినిమాలను మాత్రమే కాకుండా మంచి కంటెంట్ ఉన్న చిన్న బడ్జెట్ సినిమాలను కూడా చేస్తోంది. రష్మిక మందన్న ఇటీవల పుష్ప 2 సక్సెస్ తో ఫుల్ హ్యాపీగా ఉంది. వరుస హిట్ సినిమాలతో దూసుకుపోతున్న నేషనల్ క్రష్ ఇప్పుడు 'ది గర్ల్ ఫ్రెండ్' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో రాబోతుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ గీత ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై అల్లు అరవింద్, మారుతి నిర్మాణంలో ఈ సినిమా రూపొందుతుండగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ యువ హీరో దీక్షిత్ శెట్టి ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇక లేటెస్ట్ గా సినిమాకు సంబంధించిన టీజర్ ను విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో విడుదల చేశారు. అందులో విజయ్ వాయిస్ ఓవర్ తో రష్మిక క్యారెక్టర్ ను ఒక కవిత తరహాలో హైలెట్ చేశారు. కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో క్యాంటీన్, క్లాస్ రూమ్, స్నేహితులు అలాగే ప్రేమ సన్నివేశాలు ఆ తరువాత వారి మధ్య వచ్చే అపార్థాలను సినిమాలో చూపించనున్నట్లు అర్థమవుతుంది. స్టోరీ లైన్ మాత్రం మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుందని తెలుస్తోంది. నయనం నయనం.. అంటూ విజయ్ ఇచ్చిన వాయిస్ ఓవర్ కంటెంట్ ను హైలెట్ చేస్తోంది. ఇక హేశం అబ్దుల్ బ్యాక్ గ్రౌండ్ సాంగ్ మ్యూజిక్ కూడా ఫీల్ గుడ్ తరహాలో ఉంది. రష్మిక ఒక కాలేజ్ అమ్మాయి తరహాలో చాలా క్యూట్ గా కనిపిస్తోంది. ఆమె ఇదివరకు చేసిన పాత్రలకంటే కూడా ఈ పాత్ర చాలా డిఫరెంట్ గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. అలాగే చాలా ఎమోషనల్ డెప్త్ ఉన్న స్టోరీ లైన్ అని అర్థమవుతుంది. దర్శకుడు రాహుల్ ఇదివరకే చిలసౌ సినిమాలో కూడా భావోద్వేగ సన్నివేశాలతో ఎంతగానో ఆకట్టుకున్నాడు. ఇక ఇప్పుడు ఈ సినిమాలోని సీన్స్ కూడా మరీంత హైలెట్ కానున్నట్లు అర్థమవుతుంది.

## "కిల్లర్" మూవీ సెకండ్ షెడ్యూల్



"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన వన్ ఆఫ్ ది హీరోగా నటిస్తుండటం విశేషం. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ హైదరాబాద్, వికారాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించారు. 10 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్ లో హీరో పూర్వాజ్, హీరోయిన్ జ్యోతి పూర్వజ్ తో పాటు ప్రధాన తారాగణం పాల్గొన్నారు. ప్రస్తుతం రెండో షెడ్యూల్ షూటింగ్ ప్రారంభిస్తున్నారు. ఈ షెడ్యూల్ లో మరో హీరో విశాల్ రాజ్ పాల్గొంటారు. రామోజీ ఫిలిం సిటీ, మొయినాబాద్ లొకేషన్స్ లో జరిగే ఈ రెండో షెడ్యూల్ లో గౌతమ్ అనే యాక్టర్ తో పాటు జ్యోతి పూర్వజ్ కూడా జాయిన్ కాబోతున్నారు.

## తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దు..

మంచు కుటుంబంలో విభేదాలంటూ వస్తున్న వార్తలను నటుడు మంచు మోహన్ బాబు ఖండించారు. ఆదివారం మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు పరస్పరం పోలీస్ స్టేషన్ లో ఒక్కొరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. దీంతో న్యూస్ క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో వెంటనే అలాంటిది ఏం జరగలేదని మంచు కుటుంబం ఒక ప్రకటన విడుదల చేసింది. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొన్నారు. కొన్ని మీడియా చానల్స్ ఊహాజనితమైన వార్తలను ప్రసారం చేస్తున్నాయని.. ఎవిడెన్స్ లేకుండా వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని స్పష్టం చేశారు. కాగా, మంచు మనోజ్ మోహన్ బాబుపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఇవాళ ఉదయం వార్తలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. తనను తన తండ్రి కొట్టాడని, తన భార్యపై కూడా దాడి చేసినట్లు గాయాలతో పోలీస్ స్టేషన్ కు వెళ్లి మనోజ్ ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరిగింది. అంతేకాదు.. తన కొడుకు మనోజే తనపై దాడికి పాల్పడినట్లు మోహన్ బాబు కూడా పోలీసులకు ఫిర్యాదు చేసిట్లు వార్తలు రావడంతో సినీ సర్కిల్లో చర్చనీయాంశమైంది. దీంతో మంచు ఫ్యామిలీ స్పందించి క్లారిటీ ఇచ్చింది.



## విపరీతమైన మూర్ఖత్వం ఉంటే?



హీరో అల్లరి నరేష్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించారు. క్రిస్మస్ సందర్భంగా ఈనెల 20న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుబ్బు మంగాదేవీ మీడియాతో మాట్లాడుతూ, 'ఇది క్యారెక్టర్ బేస్డ్ సినిమా. మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్. ఈ కథని నిజజీవిత కథ ఆధారంగా రాసుకోలేదు. కానీ బచ్చల మల్లి అనే క్యారెక్టర్ ఉన్న మాట వాస్తవమే. చిన్నప్పుడు ఆ క్యారెక్టర్ గురించి విన్నాను. ఊరు గురించి నిలబడిన హీరోయిక్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ వైబ్‌తో కేవలం టైటిల్ మాత్రమే పెట్టాం తప్పా ఇది ఆయన కథ కాదు. కథని ఎమోషనల్‌గా చెప్పాలని 90ల బ్యాక్‌డ్రాప్ తీసుకున్నాం. అలాగే ఇందులో ఒక మంచి ప్రేమ కథ ఉంది. ఫాదర్ ఎమోషనూ మెయిన్‌గా ఉంటుంది. వెనక్కి వెళ్లి సరిదిద్దుకోలేని తప్పులు మూర?త్వంతో చేయవద్దనే థీమ్‌తో ఈ కథని చాలా నిజాయితీగా చెప్పా. బచ్చల మల్లి క్యారెక్టర్‌కి అల్లరి నరేష్ పూర్తి న్యాయం చేశారు. ఆయన నటనలోని మరో కోణాన్ని ఇందులో చూస్తారు. సినిమాని అందరూ థియేటర్లలోనే చూడండి' అని తెలిపారు.



# క్రీడలు



## కేకేఆర్ ప్లేయర్ హర్షిత్ రాణా ఎంపికపై చర్చ.. అన్ని వేళ్లూ కోచ్ గంభీర్‌వైపే!

**అడిలైడ్ టెస్టులో 16 ఓవర్లలోనే 86 పరుగులు ఇచ్చిన యువ బౌలర్**
**అనుభవం లేని ఆటగాడిని ఎంపిక చేయడంపై ప్రశ్నలు**
**కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాడు కాబట్టే మద్దతు ఇచ్చారంటూ గంభీర్‌పై విమర్శలు**





బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా-భారత్ మధ్య జరుగుతున్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో యువ ఆటగాళ్లు నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా ఆడుతున్న విషయం తెలిసిందే. అనుభవం లేని ఈ ఆటగాళ్లను ప్రతిష్ఠాత్మక సిరీస్‌కు ఎంపిక చేయడం సెలక్షన్ సమయంలో చర్చనీయాంశమైంది. ఇక ఇద్దరూ తుది జట్టులో కూడా చోటు దక్కించుకొని ఆడుతుండడం ఆశ్చర్యం కలిగించింది. అయితే పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇద్దరూ రాణించి అందరి ప్రశంసలు అందుకున్నారు. భారత్ కూడా ఘన విజయం సాధించడంతో అందరూ హర్షించారు. అయితే, అడిలైడ్ వేదికగా జరిగిన రెండవ మ్యాచ్‌లో హర్షిత్ రాణా బౌలింగ్‌లో రాణించలేకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లు మాత్రమే వేసిన ఈ యువ పేసర్ ఏకంగా 86 పరుగులు సమర్పించుకోవడం చర్చనీయాంశమైంది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో అతడికి బౌలింగ్ ఇవ్వలేదు. ఆస్ట్రేలియా విజయ లక్ష్యం కూడా కేవలం 19 పరుగులే కావడంతో బౌలింగ్ ఇవాల్సిన అవసరం కూడా రాలేదు.

అడిలైడ్ టెస్ట్ ఓటమి నేపథ్యంలో అనుభవం లేని హర్షిత్, నితీశ్ కుమార్ రెడ్డిలను బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీకి ఎంపిక చేయడంపై పలువురు ప్రశ్నలు సంధిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పట్టుబట్టు మరీ ఇద్దరినీ ఎంపిక చేయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్ట్రేలియాలో ఆడేందుకు యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని గంభీర్ పట్టుబట్టగా.. సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ కూడా అంగీకరించారు. నిజానికి నితీశ్ కుమార్ రెడ్డి విషయంలో ఎవరూ అంతగా నోరు మెదపడం లేదు. ఎందుకంటే పెర్త్ టెస్టులో టాప్ స్కోరర్లలో ఒకడిగా నిలిచాడు. ఇక అడిలైడ్ టెస్టులోనూ ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు.

కానీ హర్షత్ రాణా మాత్రం అడిలైడ్‌లో పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేకపోయాడు. తొలి టెస్టులో 4 వికెట్లు తీశాడు. పరుగులు కూడా తక్కువగానే ఇచ్చాడు. అడిలైడ్ టెస్టులో పేలవ ప్రదర్శన చేశాడు. పైగా టెస్టుల్లో వన్డేల తరహాలో పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో ఐపీఎల్‌లో తాను కోచ్‌గా వ్యవహరించిన కోల్‌కతా నైట్ రైడర్స్‌కు (కేకేఆర్) చెందిన పేసర్‌కు మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యలు వస్తున్నాయి. నిజానికి హర్షిత్ రాణా ఐపీఎల్‌లో కేకేఆర్ కాదు, ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో గణాంకాలు కూడా బావున్నాయి. దేశవాళీ మ్యాచ్‌లలో అతడి ప్రదర్శన చూసిన అనంతరమే అతడిని ఎంపిక చేసేందుకు గంభీర్ మొగ్గు చూపాడు.

## ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గుకేశ్ సులభంగా డ్రాగా ఆడాడు,




శనివారం జరిగిన ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో వారి మధ్య జరిగిన 10వ గేమ్ చాలా ఉత్కంఠ లేకుండా డ్రాగా ముగియడంతో, డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో భారత ఛాలెంజర్ డి గుకేష్ మరోసారి టాస్క్‌తో సమానంగా నిరూపించుకున్నాడు. డింగ్ లిరెన్ ఎటువంటి రిస్క్ తీసుకోలేదు మరియు డ్రా చేసిన ఫలితంతో స్పష్టంగా సంతోషంగా ఉన్న లండన్ సిస్టమ్ గేమ్‌లో ఆ స్థానం స్వయంగా ఆడినందున గుకేష్‌కి నల్లటి ముక్కలతో ఇది చాలా సులభమైన ఆట. వరుసగా ఏడవ డ్రా-మరియు మ్యాచ్‌లో ఎనిమిదవది-ఇద్దరు ఆటగాళ్లు ఒక్కొక్కరు 5 పాయింట్ల చొప్పున సాధించారు, ఛాంపియన్‌షిప్‌ను గెలవడానికి ఇప్పటికీ 2.5 పాయింట్లతో పిరికి ఉన్నారు. ఇద్దరు ఆటగాళ్లు 36 కదలికల తర్వాత శాంతి సంతకం చేశారు. 2.5 మిలియన్ల ప్రైజ్ మనీ ఛాంపియన్‌షిప్‌లో కేవలం నాలుగు క్లాసికల్ గేమ్‌లు ఆడటానికి మిగిలి ఉన్నాయి మరియు 14 రౌండ్‌ల తర్వాత టైడ్ ఫలితం వస్తే, విజేతను నిర్ణయించడానికి వేగవంతమైన సమయ నియంత్రణలో గేమ్‌లు ఉంటాయి. 32 ఏళ్ల లిరెన్ ఓపెనింగ్ గేమ్‌ను గెలుచుకోగా, 18 ఏళ్ల గుకేశ్ మూడో గేమ్‌లో విజేతగా నిలిచాడు. లిరెన్ తన లండన్ వ్యవస్థను ఓపెనింగ్‌లో కొనసాగించాడు మరియు బంటు నిర్మాణాన్ని సుష్టంగా ఉంచిన కొద్దిపాటి మార్పుతో ప్రారంభంలోనే వచ్చాడు. ఈ వ్యూహం మరొక రోజు పని చేసి ఉండవచ్చు, కానీ గుకేష్ ఒక్కసారిగా సమాన స్థానం నుండి నల్లగా ఒత్తిడి చేయకూడదని నిర్ణయించుకున్నాడు. గుకేష్, చిన్న వయస్సులో ఉన్న ఛాలెంజర్, అతని టాస్క్ కటౌట్ చేయబడింది మరియు అతను అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాడు. 10వ గేమ్ ప్రారంభానికి ముందు, గుకేష్ యొక్క మూడింటికి వ్యతిరేకంగా లిరెన్ మూడు వైట్ గేమ్‌లను కలిగి ఉన్నాడు, కానీ ఇప్పుడు అది ఇంకా నాలుగు గేమ్‌లు మిగిలి ఉండగానే స్థాయి ఆట మైదానంగా మారింది.గుకేష్‌కి, 11వ ఎత్తులో పూర్తిగా సమాన స్థానానికి వెళ్లడం కష్టతరమైన నిర్ణయం మరియు గ్రాండ్‌మాస్టర్ గేమ్‌లలో ఇంతకు ముందు కొన్ని సార్లు ఆ స్థానం సంభవించినప్పటికీ, వాటిలో ఏమి జరిగిందో భారతీయులకు లేదా లిరెన్‌కు తెలియనట్లు అనిపించింది. ఆటలు. రాణితో సహా లిరెన్ వరుస మార్పిడికి వెళ్లినప్పుడు, గేమ్ డ్రాగా సాగుతుందని ప్రపంచం నిర్ణయించడానికి ఎక్కువ సమయం పట్టలేదు. అయినప్పటికీ, ఒప్పందం ప్రకారం, పాయింట్‌ను విభజించడానికి అంగీకరించే ముందు ఇద్దరు ఆటగాళ్లు ఇంకా 40 కదలికలు ఆడవలసి ఉంది.గుకేష్ 23వ ప్రయాణంలో బోర్డ్‌లో చివరిగా మిగిలి ఉన్న రూక్‌ను వ్యాపారాన్ని అందించాడు మరియు లిరెన్ దానిని మార్చుకోవలసి వచ్చింది. కొన్ని కదలికల తర్వాత, నైట్స్ బోర్డు నుండి దూరంగా ఉన్నారు.

## పింక్‌బాల్ టెస్ట్‌లో టీమిండియా చిత్తు

అడిలైడ్: పింక్‌బాల్ డే అండ్ నైట్ టెస్ట్‌లో భారతజట్టు పది వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఓవర్‌నైట్ స్కోర్ ఐదు వికెట్ల నష్టానికి 128పరుగులతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 175 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆస్ట్రేలియా ముందు 18 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఉంచగల్గింది. ఆ లక్ష్యాన్ని ఆసీస్ వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (9), నాథన్ మెక్‌స్వీనీ(10) పరుగులతో రాణించి 3.2 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు. ఆదివారం మూడోరోజు ఆట కొనసాగించిన టీమిండియా 47 పరుగుకే మిగిలిన ఐదు వికెట్లను కోల్పోయింది. రిషబ్ పంత్(28) రూపంలో తొలి దెబ్బ తగిలింది. స్టార్క్ బౌలింగ్‌లో పంత్ ఔటయ్యాడు. ఆ తర్వాత అశ్విన్(7), హర్షిత్ రాణా(0), నితీశ్ రెడ్డి(42), సిరాజ్(7) పరుగులకు ఔటయ్యారు. టీమిండియా తరఫున రెండో ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోర్ చేసింది తెలుగు తేజం నితీశ్ కుమార్‌రెడ్డి మాత్రమే. అతను 47 బంతుల్లో 42 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌర్లలో కెప్టెన్ కమిన్స్ ఐదు వికెట్లు తీయగా.. బోలాండ్‌కు మూడు వికెట్లు, స్టార్క్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీతో కదం తొక్కిన ట్రావిస్ హెడ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. దీంతో ఐదు టెస్ట్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇరుజట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఇక మూడో టెస్ట్ డిసెంబర్ 14 నుంచి బ్రిస్బేన్‌లో జరగనుంది.




## పట్నా గెలుపు



పూణే: ప్రొ కబడ్డీ సీజన-11లో పట్నా పైరెట్స్ మరో విజయాన్ని సొంతం చేసుకుంది. బెల్వాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పట్నా పైరెట్స్ 38-28పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ ప్యాంథర్స్‌ను చిత్తుచేసింది. పట్నా రైడర్ దేవాంక్(14) సత్తా చాటగా.. దీపక్, అంకిత్ ట్యాకిల్స్‌లో మెరిసారు. ఆ జట్టు 22 పాయింట్లను రైడ్‌ల ద్వారా, 12పాయింట్లను ట్యాకిల్స్ ద్వారా సాధించింది. ఇక జైపూర్ జట్టులో అర్జున్(7), నీరజ్(5) రైడ్స్‌లో రాణించగా.. అంకుశ్, వికాశ్ ట్యాకిల్స్‌లో రాణించారు. ఆ జట్టు 16పాయింట్లను రైడ్‌ల ద్వారా సాధించినా.. ట్యాకిల్స్‌లో ఘోరంగా విఫలమైంది. కేవలం 5పాయింట్లను మాత్రమే ట్యాకిల్స్ ద్వారా చేజిక్కించుకుంది. ఇక పట్నా జట్టు నాలుగుసార్లు పింక్ ప్యాంథర్స్‌ను ఆలౌట్ చేయగా.. జైపూర్ జట్టు కేవలం2సార్లు మాత్రమే పట్నాను ఆలౌట్ చేయగల్గింది.

## ఉత్కంఠగా దక్షిణాఫ్రికా, శ్రీలంక టెస్టు రెండో మ్యాచ్



ఉత్కంఠగా సాగుతున్న దక్షిణాఫ్రికా, శ్రీలంక టెస్టు రెండో మ్యాచ్‌లో విజయం ఇరు జట్లతో దోబూచులాడుతోంది. ఆదివారం ఆట ముగిసే సమయానికి శ్రీలంక లక్ష్యానికి 143 పరుగుల దూరంలో నిలవగా %ొ% దక్షిణాఫ్రికా గెలుపునకు 5 వికెట్లు కావాల్సి ఉంది. ఓవర్‌నైట్ స్కోరు 191 / 3తో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా చివరకు 86 ఓవర్లలో 317 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ తెంబా బవుమా (116 బంతుల్లో 66 బీ 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధశతకంతో మెరవగా.. ట్రిస్టన్ స్టబ్స్ (47 బీ 2 ఫోర్లు), బెడింగ్‌హమ్ (35 బీ 3 ఫోర్లు) రాణించారు. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 348 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక ఆదివారం ఆట ముగిసే సమయానికి 52 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. కమిందు మెండిస్ (35 బీ 4 ఫోర్లు, 1 సిక్స్), ఏంజెలో మాథ్యూస్ (32 బీ 4 ఫోర్లు, 1 సిక్స్), దినేశ్ చండీమల్ (29 బీ 5 ఫోర్లు) రాణించారు. కెప్టెన్ ధనంజయ డిసిల్వా (64 బంతుల్లో 39 బ్యాటింగ్ 7 ఫోర్లు), కుశాల్ మెండిస్ (56 బంతుల్లో 39 బ్యాటింగ్ బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాడుతున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహారాజ్, ప్యాటర్‌సన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. సోమవారం ఆటకు చివరి రోజు కాగా%ొ% చేతిలో ఐదు వికెట్లు ఉన్న శ్రీలంక విజయానికి 143 పరుగుల దూరంలో ఉంది.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ డిసెంబర్ 09** : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, అన్నదాతలకు వరి పంటకు బోనస్ అందజేస్తున్నామని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు దండేపల్లి మండల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..6 గ్యారంటీల అమలును చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ అవాకులు, చేవాకులు మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. అరువై ఏళ్ళ కల సాకారం చేసిన సోనియమ్మ జన్మదినం జరుపుకోవడం అనందంగా ఉందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం బాగుపడటం ప్రారంభం అయిందని, గత పాలకుల నిర్లక్ష్యానికి వల్ల నీళ్లు, నిధులు, నియామకాలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.మంచిర్యాల జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద అక్కసుతో తమకు తోచింది మాట్లాడుతున్నారని, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేయడంలో ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అక్కాల వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్,తోట మోహన్ వనపర్తి రవి, సీనియర్ నాయకుడు వెంగళరావు,రామచందర్, మహేందర్,సురేష్, మల్లేష్,మాజీ సర్పంచులు,వార్డ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ గారి 78 వ జన్మదినోత్సవ వేడుకలు





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. మరియు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ఆదేశానుసారం సోమవారము ఉదయం నిర్మల్ జిల్లా కేంద్రం లోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ గారి 78వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్అలీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఎంబడి రాజేశ్వర్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సమరసింహా రెడ్డి గార్లు భారీ కేక్ ను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుతూ,సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పటు చేసిన ఘనత సోనియా గాంధీ గారిదే అని,తెలంగాణ ప్రధాత అంటూ కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రాకేష్,పార్టీ మండల అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,ఆయన్నగారి పోశెట్టి,అజహర్,మతీన్,నర్సారెడ్డి,గాజుల రవికుమార్,పెండెం శ్రీనివాస్,పూదరి అరవింద్,రాజేందర్ , మోయిన్,సింధియా సోమేష్,సభ కలీం. రఫీ,కలీం,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహా అన్నదానం



**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 9** పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి) దేవస్థానం లో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ నాయకత్వంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న అద్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.శివాలయంలో సోనియా గాంధి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి తదనంతరం నిరుపేదలకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండి సలీం పాషా,కసుబోజుల వెంకన్న అద్వర్యంలో సోనియా గాంధి జన్మదిన సందర్భంగా కొత్తపల్లిలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు కసుబోజుల వెంకన్న మరియు సాయిని రవి మాట్లాడుతూ సోనియా గాంధి రెండు పర్యాయాలు ప్రధానిగా అవకాశాలు వచ్చినా త్యాగం చేసి దేశ ప్రజల సంక్షేమం కోరుకున్న మహనీయురాలని, తెలంగాణ ఇచ్చిన ప్రధాత అని కొనియాడారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు నిదులు, నియామకాలు, నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు, విద్యార్థులు ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు,ప్రాణ త్యాగాలు చేశారని తెలంగాణ ప్రజల గోస చూసిన సోనియా గాంధి మనసు చలించి పోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో దైర్య సాహసం చేసి



తెలంగాణా ప్రజల మనుగడను దృష్టిలో పెట్టుకొని దేశంలోని ఎంపీ లను ఒక్క తాటిపై నిల్పోబెట్టి తెలంగాణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించి బిల్లు పాస్ చేయించి ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఘనత సోనియా గాంధి కే దక్కుతుందని ఈసందర్భంగా తెలియజేస్తూ ఆమె ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుడుని కోరుకుంటూ రాబోయే రోజుల్లో భారతదేశానికి శ్రీ రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చేసి భారత దేశాన్నీ సుభిక్షంగా, అబివృద్ధి బాటలో నడిపించాలని కోరుకుంటూ మళ్ళీ ఒకసారి సోనియా గాంధి కి కాంగ్రెస్ పార్టీ తరపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి,24 వ వార్డు కౌన్సిలర్ సాయిని రమా, ఎండి. సలీం పాషా,చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, పోతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,అరుకాల కార్తీక్,చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి, పందిళ్ళ శంకర్, విజయగిరి శ్యాం, గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్, గడ్డం రమేష్,అకినపెల్లి మహేందర్, కటుకోజ్వల శ్రీనివాస్, సత్యనారాయణ, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట ప్రజా బలం ప్రతినిధి డిసెంబర్ 9** జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత నాలుగు కోట్ల ప్రజల 60 ఏళ్ల కలను సహకారం చేసిన సోనియా గాంధీ 78వ పుట్టినరోజు వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.అనంతరం హైదరాబాదులో జరిగే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు హుజురాబాద్ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు పట్టణం నుండి భారీ ఎత్తున హైదరాబాద్ కు తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి పరశురామారావు కిసాన్ సెల్ అధ్యక్షులు పూదరి రేణుక మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి పూదరి శివ పాతకాల అనిల్, పంజాల అజయ్,మైస మహేందర్, రాజేశ్వరరావు, రామ్ రాజబాబు, తిరుపతి శ్రీనివాస్ బుడిగె శ్రీకాంత్, తోట స్వప్న పిడుగు భాగ్య లింగారావు, దొడ్డ సదానందం దొడ్డ శ్రీకాంత్, మైస రమేష్, పింగిలి రాకేష్, బోనగిరి ప్రశాంత్ దేశిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి లో చిన్నారులకు యూనిఫాం పంపిణీ



**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 9** అంగన్‌వాడీ స్కూళ్లలోనూ ఇక నుంచి యూనిఫామ్ ఉండనుంది. ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చిన్నారులకు యూనిఫామ్ అందించనున్నారు. జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కాలనీ అంగన్వాడి సెంటర్ లో యూనిఫారమ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్త, తల్లులు పాల్గొన్నారు.జమ్మికుంట -2హెచ్ ఎం శకుంతల,అంగన్వాడీ టీచర్ - స్వరూప, ఆయ - అరుణ,ఆశా వర్కర్ - రామ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎం పి లు కేవలం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సేవలు అందించాలి

## మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.టి. రఘునాథ్ స్వామి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 9:**మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.టి. రఘునాథ్ స్వామి మొదటి అంతస్తు, సిద్దార్థ వేదిక, డి ఎం ఎచ్ ఓ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్, మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రామీణ వైద్య ప్రాక్టిషనర్ల తో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా, డా.టి. రఘునాథ్ స్వామి మాట్లాడుతూ, ఆర్ ఎం పి లు కేవలం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సేవలు మాత్రమే అందించాల్సిందిగా, యాంటీబయాటిక్ ఇంజెక్షన్లు, స్టెరాయిడ్లు మరియు నొప్పి నివారణ మందులు వంటివి ఇచ్చే అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే, ఆర్ ఎం పి లు “డాక్టర్” (%ణతీ%.) ఉపసర్గను ఉపయోగించరాదు మరియు తమ క్లినిక్స్‌ను “ఫస్ట్ ఎయిడ్ క్లినిక్స్” అనే బోర్డులతో అమర్చాలని ఆదేశాలుఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించిన ఆర్ ఎం పి లు/నకిలీ వైద్యులపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం మరియు పి సి పి ఎన్ డి టి చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటారు అని హెచ్చరించారు . అంతేకాక, జాతీయ వైద్య కమిషన్ మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నిర్వహించే తనిఖీల్లో పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. గైడ్లైన్స్ పాటించకపోతే క్లినిక్స్ మూసివేత చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని , ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఉపేక్షించబోదని మరియు అర్.ఎం.పిలపై అవసరం అయితే చట్ట రీత్యా కేసు నమోదు చేసి కఠినాతి కఠినంగా శిక్ష పడేలా చూస్తామని హెచ్చరించారు.

# ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్9:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సుస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (76 ) ఫిర్యాదులు అందాయన్నారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# పొలంలోకి వెళ్లాలంటేనే భయమేస్తుంది, ప్రాణం పోతే కానీ తీయరా



**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ డిసెంబర్ 09** : కరెంట్ ఇనుప పోల్ తో ప్రాణహాని ఉందని రైతు ఆవేదన,పట్టించుకునే అధికారులు,సోమవారం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో రైతు కారుకూరి మల్లేష్ ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ...పోలంలో కరెంట్ ఇనుప పోల్ ఉండడంతో సంబంధించిన అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసిన కలిసిన తీస్తామని,చెప్పడమే కానీ చేయడం లేదు,గత కొన్ని సంవత్సరం నుండి ఇదే పరిస్థితి,వరి పొలంలో మధ్యలో ఉండడంతో పాటు,క్రిందికి ఉండటంతో చాలా ఇబ్బంది కలవడంతోపాటు ప్రాణహాని ఉందని పొలం కాడికి వెళ్లాలంటే భయమేస్తుందని తెలిపారు.ప్రాణం పోతే గాని ఓరి తీయరా అని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు







**ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ డిసెంబర్ 09** : మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీ లో కేంద్రంలో లక్షెట్టిపేట మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.సోమవారం ముందుగా స్థానిక ఐబి సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...అరువై ఏళ్ళ పలించిన దివ్యదినం రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ జన్మదినం,మన తెలంగాణ తల్లి సోనియాగాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు అని అలాగే తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని గత పాలకుల నిర్లక్ష్యానికి నీళ్లు నిధులు నియామకాలు దూరమయ్యారని అన్నారు మంచిర్యాల జిల్లాలో పనికిరాని బిజెపి నాయకులు,టీఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మీద అక్కస్సుతో తమకు తోచింది మాట్లాడుతున్నారని అన్నారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేయడంలో ముందుందని అన్నారు,ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్,మండల అధ్యక్షులు పింగళి రమేష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం,జిల్లా ప్రతినిధి బియ్యాల తిరుపతి,మండల యూత్ అధ్యక్షులు బోప్పు సుమాన్,జిల్లా నాయకులు అంకతి శ్రీనివాస్,కౌన్సలర్ రాందేని వెంకటేష్,సయ్యద్ షహీద్ అలీ,సర్దార్ రంజిత్ సింగ్,గుండా శ్రీనివాస్ బోడ రాజు,అమీర్,ఉత్తూరి రవీందర్,బుద్దె దేవా సుగుణగాకర్,వెంకట స్వామి గౌడ్,కొత్త వెంకటేశ్వర్లు,రాజన్న,చిన్న రమేష్,అరగల చందు, శ్రీకర్,ఎంపీటీసీలు బోప్పు సురేష్,మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 16 కోట్ల 22 లక్షల రూపాయలు జమ

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 : ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 16 కోట్ల 22 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 18 వేల 45 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 2 వేల 373 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 1 వేయి 56 మంది రైతుల ఖాతాలలో 16 కోట్ల 22 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09** : ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కండే శ్రీలత తాను పోలియో వలన పూర్తిగా నడవలేనని, డిగ్రీ పూర్తి చేశానని, తనకు ఎలక్ట్రిక్ వీల్ చైర్ ఇప్పించి పూజా సామాగ్రి విక్రయించే షాప్ ఏర్పాటు కొరకు రుణ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో దాదాపు 50 కుటుంబాలు 45 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని ఉంటున్నామని,ఈ ఇండ్లకు సర్వే నిర్వహించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మందమర్రి పట్టణానికి చెందిన గరిగే సుమన్ మందమర్రి ఊర చెరువు పనుల నిర్వహణలో జాప్యం జరుగుతోందని, పనులు వేగవంతం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన కొట్రంగి చిన్నన్న అలియాస్ శ్రీను తనకు దాంపూర్ శివారులో ఉన్న భూమికి సంబంధించి ధరణి రికార్డులలో తప్పుగా నమోదైన తన పేరు మార్చుకొనుటకు అవకాశం కల్పించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల గ్రామానికి చెందిన వంగ శ్రీనివాస్ గౌడ్ తాను గతంలో దివ్యాంగ పింఛన్ పొందానని,సదరం శిబిరంలో రెన్యువల్ కొరకు పరీక్షకు హాజరైనప్పటి నుండి పింఛన్ రావడం లేదని,ఈ విషయమై విచారించి తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ మండలంలోని ఇందారం ఓపెన్కాస్ట్లో ముంపుకు గురి అయిన తన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. కాజీపేట మండలానికి చెందిన ఎస్.కె.కరీం తనకు గ్రామ శివారులో గల భూమి సింగరేణి కె.కె. ఓపెన్కాస్ట్లో తీసుకోవడం జరిగిందని,ఇట్టి భూమిలో ఉన్న 60 మీటర్ల పైప్ లైన్, కెనాల్కు పరిహారం చెల్లించలేదని,ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రోటిగూడెం గ్రామానికి చెందిన నీరటి సత్తయ్య,తనకు గ్రామ శివారులో భూమి ఉందని,ఇట్టి భూమిని ఆన్లైన్లో నమోదు చేసి నూతన ధరణి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన మామిడి పోచమ్మ తాను నిరుపేద వృద్ధురాలను అని, అద్దె ఇంటిలో నివసిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన జుమ్మిడి లక్ష్మి తనకు ఇందారం శివారులో ఉన్న భూమి జాతీయ రహదారి నిర్మాణంలో పోయిందని,సర్వే సమయంలో తన భూమిలో బావి, బోరు,పైప్ లైన్లు,టేకు చెట్లు ఉన్నాయని, ఇవి నమోదు చేయలేదని,ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తి కి చెందిన,మహమ్మద్ మహబూబ్ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని రవీంద్ర నగర్, బూదకలాన్ శివారులో విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకుగురవుతుందని,ఇట్టి భూమిని స్వాధీనం చేసుకొని కబ్జాకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్కు చెందిన కంబగౌని రాజబాబు తనకు గల భూమికి సంబంధించిజారీ చేయబడిన పట్టా పాస్ పుస్తకంలో తన తండ్రి పేరు తప్పుగా నమోదు అయిందని,సవరించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09** : జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్మాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఎ.ఆర్.ఎ.సి.పి. సుందర్,రీజియన్ కోఆర్డినేటర్ బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్రెడ్డి లను నియమించడం జరిగిందని,ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు,శాఖ అధికారులు,ఐడెంటిటీ,బయోమెట్రిక్ వెరిఫికేషన్,రూట్, జాయింట్ రూట్ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని,త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు,పాస్ పోర్టు,పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టిక్కెట్పై గత 3 నెలల లోపు దిగిన ఫోటో అతికించాలని, హాల్ టిక్కెట్ ఎ4 కాగితంపై ప్రింట్ తీసుకోవాలని, హాల్ టిక్కెట్ సరిగా లేనట్లయితే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్ట్ చేయించుకొని వెబ్సైట్లో ఉన్న నమూనాలో సంతకం చేసి ఇన్విజిలేటర్కు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.మొబైల్ ఫోన్లు,పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్/ డిజిటల్ గడియారాలు, బ్లూటూత్లు లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్ టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓ.ఎం.ఆర్. విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 16వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్- 3, మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని,పరీక్ష రాసిన అనంతరం ఓ.ఎం.ఆర్.షీట్లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు.అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

# క్రీడారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09** : క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఇందులో భాగంగా సి.ఎం. కప్-2024 పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సి.ఎం. కప్ పోటీలలో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు జరుగనున్న మండల, మున్సిపాలిటీల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని, ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు జరుగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రాజస్వ మండల అధికారులు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహాశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, పాఠశాలల క్రీడా కార్యదర్శులు, పి.ఈ.టి.లు / పి.డి.లు, సీనియర్ క్రీడాకారులతో ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో కృషి చేసి క్రీడాపోటీలు సమర్థవంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు.

# మంచిర్యాలలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 09** : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్రం ప్రభుత్వం ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ గార్ల ఆదేశాల మేరకు మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం నుండి బెల్లంపల్లి చౌరస్తా, రైల్వే స్టేషన్ రోడ్డు, మార్కెట్,ముకరం చౌరస్తా,ఓవర్ బ్రిడ్జ్ మీదిగా మంచిర్యాల ఐబీ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.అనంతరం దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారి జన్మదిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి,అన్నదాన కార్యక్రమం చేసిన మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూఐ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జన జీవన స్రవంతిలో కలిసి ప్రశాంతంగా జీవించండి

## -బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్




**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ డిసెంబర్ 9** :అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పిలుపునిచ్చారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్,ఐపీఎస్ (ఐజి), మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్,ఐపీఎస్ ఆదేశాల మేరకు, సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఊరు మందిమర్రి గ్రామ నివాసుడైన మావోయిస్టు పార్టీ సభ్యుడు బబ్బెర రవి ఇంటికి వెళ్లి ఆయన తల్లి లక్ష్మిని కలిశారు. ఆమె ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 24 సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్న ఆమె కుమారుడిని లొంగిపోయేలా నచ్చజెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమెకు కొన్ని నిత్యావసర సరుకులు,25 కిలోల బియ్యం, దుప్పట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధ్యం కాని సిద్ధాంతాలు, ఆశయాలతో అడవిలో ఉంటూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారే తప్ప, సాధించింది ఏమి లేదన్నారు. జన జీవన స్రవంతిలో కలిస్తే పునరావాసం కల్పిస్తామని, అనారోగ్యంతో ఉన్నవారికి మెరుగైన చికిత్సనందిస్తామని హామీ ఇచ్చారు. ఏలాంటి ఇబ్బందులున్నా చట్టపరిధిలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఎందరో ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు శోకం మిగిల్చారని పేర్కొన్నారు. వారు అక్కడ అడవిలో ఉండి ఇక్కడ కుటుంబ సభ్యుల పరిస్థితులను ఏమాత్రం అర్థం చేసుకోవడం లేదని, ఫలితంగా ఇక్కడి వాళ్ళ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.




ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి




**గండీపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 9 డిసెంబర్ 2024** మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కౌన్సిలర్ నవీన్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కంబగళ్ల ధనరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రూపా రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సునీత రాజకుమార్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ రావుల సంయుక్త ప్రకటనలో తెలియ జేసిన విషయం: ఇందిరమ్మ ఇళ్ల పేరిట బడుగు బలహీన అణగారిన వర్గాలకు గూడు కల్పించాలనె ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం హర్షణీయం అని, గతంలో కూడా భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట పేదలకు మరియు అణగారిన వర్గాలకు గూడు కల్పించడం జరిగింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్డుల వారీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొదలుపెట్టింది. ఈ సందర్భంగా మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళను స్వాగతిస్తూనె లబ్ధి దారుల ఎంపిక పట్ల పూర్తి పారదర్శకతతో కూడిన అర్హులకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. అంతేకాదు లబ్ధిదారుల ఎంపికను వార్డు సమావేశం నిర్వహించి ఆ వార్డు సమావేశంలోనే అందరి సమక్షంలో ఎంపిక చేయాలని కోరుతున్నాము. పారదర్శకత లేకపోయినా అర్హుల పట్ల వివక్షత చూపినా, మా పార్టీ తరపున వివక్షకు గురి అయిన అర్హులకు న్యాయం జరిగే వరకూ చట్టబద్ధంగా ఆందోళన చేస్తాం అని ఈ సందర్భంగా తెలియ చేయడం జరిగినది.

## రిటైర్డ్ ఉద్యోగులకు 12 న లాభాలవాట చెల్లింపు





**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ డిసెంబర్ 9** :సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణిలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో నుంచి 33 శాతం వాటాను ఈ నెల 12న చెల్లించేందుకు యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 2024 ఒకటి నుంచి సెప్టెంబర్ 30 వరకు రిటైర్డ్ ఉద్యోగులకు లాభాల వాటా చెల్లిస్తారని పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా రిటైర్డ్ ఉద్యోగులకు 33% లాభాల్లో వాటా చెల్లించాలని తాము చేసిన విజ్ఞప్తి మేరకు యాజమాన్యం అంగీకరించిందని దివారం ఏఐటియూసి నాయకులు తెలిపారు.

## కాంగ్రెస్ మీటింగ్కు జనాలను తరలిస్తున్న కమిషనర్



**గండీపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 9 డిసెంబర్ 2024** రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న మణికొండ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల కౌన్సిలర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకించి అల్కపూర్, వెంకటేశ్వర కాలనీతో సహా మొత్తం మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ పరిధిలో ఇందు గలదన్డు లేవనే విధముగా దోమలకు నిలయమై ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నవని, అందు నిమిత్తం మునిసిపల్ కమిషనర్ ను ప్రత్యక్షముగా కలసి వివరిద్దామని మునిసిపల్ ఆఫీసుకు రాగా, ప్రజలను కలిసే ఆఫీసు సమయంలో సదరు కమిషనర్ పనిని పక్కన బెట్టి పరెడ్ గ్రౌండ్ లో కాంగ్రెస్ తలపెట్టిన మీటింగ్ కు జనాలను తరలించే పనిలో నిమగ్నం అయి ఉన్నందువల్ల పిర్యాదును ఇన్వర్డ్ లో ఇవ్వమని పురమాఇంచడం వలన భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున పిర్యాదు ఇవ్వడం జరిగినదని బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ పరిచారు ఇట్టి కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, షేక్ ఆరీఫ్, యాలల కిరణ్, బొడ్డు శ్రీధర్, సుమ, ప్రసాద్, ఆశఫాక్ అలీ, కుమార్, అహ్మద్, శమీం, అహ్మద్, సాయి తది తరులు పాల్గొన్నారు.

## పాయినేర్ ఎస్టేట్ నివాసుల ఇబ్బందులు


PIONEER ESTATE RESIDENTS' WELFARE ASSOCIATION
(Regd. No. 140/2017)
Pioneer Estate, Neknampur, Manikonda Municipality, Gandipet, Ranga Reddy - 500 089 T.S.

President: Nalla Ravinder Reddy, Cell: 98494 45459
General Secretary: Shaik Aarif Mohammed, Cell: 99662 65069, Social Media Convenor
Treasurer: G.L. Prasad, Cell: 90639 33332

VICE - PRESIDENT: Ganta Ram Mohan, Cell: 97039 07700
JOINT - SECRETARY: K Rajendra Prasad, Cell: 80747 27150

EXECUTIVE MEMBERS:
1. Mirza Azeemuddin Baig
2. Akbar Hussain Shaikh
3. Md. Shakeel Ahmed
4. Kazi Ashfaq Ahmed
5. Md. Azharuddin
6. Mohd Hussain Asim

ADVISORY MEMBERS:
1. NVR Prasad Rao
2. Mirza Farhatullah Baig
3. Shaik Allabaksh
4. Shaik Faralur Rehman

Ref
Date 09/12/2024

Dear Municipal Commissioner,
I hope this message finds you well. On behalf of the **Pioneer Estate Residents Welfare Association (PERWA)**, I would like to bring the following civic issues in our locality to your kind attention:

**1.Construction of Speed Breakers:** There is an urgent need for speed breakers on key internal roads to ensure the safety of pedestrians and reduce vehicular overspeeding.

**2.Park Compound Construction:** The park in our locality requires a compound wall to safeguard it from encroachments and ensure the security of residents, especially children and senior citizens who frequent the park.

**3.Fogging Operations:** With the rising cases of vector-borne diseases, we request regular fogging operations in the area to control mosquitoes and other harmful pests.

We kindly request your intervention to address these issues at the earliest and ensure a better living environment for the residents of our community.

Warm regards,
**Shaik Aarif Mohammed**
General Secretary
Pioneer Estate Residents Welfare Association
(PERWA)

G.L. Prasad
Treasurer
PERWA

**గండీపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 9 డిసెంబర్ 2024**మణికొండ మునిసిపల్ పరిధిలోని పాయినేర్ ఎస్టేట్ ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇతి భాధలలో ముఖ్యంగా వాహనాలను అదుపులో పెట్టడానికి రహదారి స్పీడ్ బ్రేకర్ ల ఏర్పాటుతో పాటు పిల్లలు పెద్దలు సాయంత్రం సమయాలు గడుపడానికి ఉన్న ఉద్యానవనానికి చుట్టూతా ఉన్నతమైన గడిలాగ గోడ ఏర్పాటు చేయాలని వినతి గావిస్తూ, పందెం వాగు కలుషిత%శీ% కావడం వలన దోమల బెడద ఎక్కువగా ఉన్నందువల్ల దోమల నివారణకు సరి అయిన ఏర్పాట్లు చేయాలని ఫాయినేర్ ఎస్టేట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ ఆరీఫ్, కోశాదికారి ప్రసాద్, కుంబగల్ ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, అహ్మద్, శమి%శీ%ల, ఆశక్ అలీ, కుమార్ ఆధ్వర్యంలో మణికొండ మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు ఇవ్వడం జరిగింది

## తెలంగాణ ప్రదాత.. ఘనంగా సోనియా గాంధీ జి జన్మదిన వేడుకలు



**ఉప్పల్ ప్రజాబలం ప్రతినిధి:** ఉప్పల్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియమ్మ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు, మిఠాయిలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, కంది ఆగిరెడ్డి , బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, కరిపే శంకర్ వంజరి, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కరిపే అనిల్ కుమార్ వంజరి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, తదితరులు పాల్గొన్నారు.ఖ



## రేపటి నుంచి వర్షాలు.. 17న మరో ముప్పు

అమరావతి ఏపీలో ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకొని ఉన్న హిందూ మహాసముద్రంలో ఏర్పడిన అల్ప పీడనం స్థిరంగా కొనసాగుతున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.ఈ నెల 11నాటికి నైరుతి బంగాళాఖాతానికి చేరుకొని తమిళనాడు-శ్రీలంక మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో రేపటి నుంచి నెల్లూరు,ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో వర్షాలు పడతాయంది. ఈ నెల 17న అరేబియా సముద్రంలో మరో అల్పపీడనం ఏర్పడటానికి అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com